18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
సోమవారం | 25 నవంబర్ 2024 | పేజీలు 12

### నేడు కళ్యాణదుర్గంలో

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- ఆర్.డి.టి ఎకాలజీ సెంటర్లో నిర్వహణ
- కళ్యాణదుర్గం డివిజన్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురము మేజర్ న్యూస్ :** నేడు కళ్యాణదుర్గంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదివారం ఒక ప్రకట నలో తెలిపారు. కళ్యాణదుర్గం డివిజన్ కు సంబంధించి కళ్యాణదుర్గం పట్టణంలోని ఆర్.డి.టి ఎకాలజీ సెంటర్ లో ఈనెల 25వ తేదీన సోమవారం ఉదయం 9 గంటల నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. డివిజన్ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్తో పాటు జాయింట్ కలెక్టర్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని, ప్రజల నుంచి

మిగతా 3లో

## అసలుకే ఎసరెట్టిన.. హార్మోని "దొంగలు!"

**అనంతపురం క్రైమ్, మేజర్ న్యూస్ :** వామ్మో ఎంత మోసం.. నిన్న మొన్నటి వరకు పలువురు అధికారులు, వైద్యులు, పలువురు నగర ప్రముఖులు ఆ చోట నల్లధనాన్ని పోగు చేస్తున్నారన్న విషయాన్ని ఆధారాలతో పాటు "మేజర్ న్యూస్" ఎంతో సాహసోపేతంగా ప్రచురించింది. అయితే అసలుకే ఎసరెట్టి తకరారు ల్యాండ్ ఒకవైపు ప్రభుత్వ భూమి మరోవైపు కలిపేసుకుని లోలోన అందంగా కనిపిస్తున్నా ఆ హార్మోని సిటీలో భారీ మోసాలు జరిగాయని తెలిసింది. వాస్తవానికి ఆ ల్యాండ్ ఓనర్స్ ఐదు మంది అయితే కేవలం ముగ్గురితోనే సంతకాలు చేయించుకుని ఓ ఇద్దరికీ తెలియకుండా ప్లాటు విల్లాలు ఏర్పాటు చేసి మోసాలకు పాల్పడ్డారని తెలిసింది.





తకరారు ల్యాండ్ ప్రభుత్వ భూమిని మేసీ రూ.కోట్లు వెనకేసి..

- కోర్టు ఆర్డర్స్ తరువాయి అక్రమ భవనాల తొలగింపుకు రంగం సిద్ధం
- బ్లాక్ మనీ వీరుల్లో వణుకు..
- గాలిలో కలవనున్న వైకాపా, టిడిపి నాయకుల మద్దతు
- బిల్డర్ రవి పరారీకి సర్వం సిద్ధం?
- కార్బన్ కంపెనీ యాజమానికి తెలియకుండా భో"మోసాలు

**మరిన్ని వివరాలకు పరిశీలిస్తే...**

రాప్తాడు నియోజకవర్గం , కక్కలపల్లి రూరల్ గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 248 -1బి, 248-1సీ, 248-1డి, 248-2, 248- 3ఎ, 248-3 బి, 248 -3సి, 248-4, 249- 2ఎ, 249- 2బి, 249- 3ఎ, 249-3బి, 249- 4, 249-5 బి, 249-6, 249- 7, 250-2, 250- 3, 252-4ఎ, 4బి, 252 -5బి లలో దాదాపు 100 ఎకరాలకు పైగా వెలసిన ఈ హార్మోని సిటీ లో పలువురు పోలీసు అధికారులు, పలువురు ప్రముఖ ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ వైద్యులు, పలువురు రాజకీయ నాయకులతో పాటి పలు ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు ప్రభుత్వానికి చూపని రూ.కోట్లాది రూపాయలు ఆ హా"సిటీలో ప్లాట్లు, విల్లాలు కొనుగోలుకు కేటాయించారని **"మేజర్ న్యూస్"** అందరికీ అర్థమయ్యేలా వివరించింది.

మిగతా 4లో





బాధితులకు

## అండగా ఉంటాం

### ఎలాంటి ఆందోళన వద్దు.. చికిత్స ఖర్చు ప్రభుత్వమే భరిస్తుంది

**జిల్లా ఇన్చార్జ్ మంత్రి, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ.భరత్**

**అనంతపురం మేజర్ న్యూస్ :** గార్లదిన్నె మండలం తలగాసి పల్లి సమీపంలోని జాతీయ రహదారిపై బస్సు - ఆటో ఢీకొన్న ప్రమాద ఘటనలో మృతిచెందిన, గాయపడి చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు, వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా ఇన్చార్జ్ మంత్రి , రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ.భరత్ భరోసా ఇచ్చారు.ఆదివారం అనంతపురం నగరంలోని కిమ్స్ సవేరా ఆస్పత్రిలో గార్లదిన్నె మండలం తలగాసిపల్లి సమీపంలోని జాతీయ రహదారిపై బస్సు - ఆటో ఢీకొన్న ప్రమాద ఘటనలో మృతిచెందిన, గాయపడి చికిత్స పొందుతున్న క్షతగాత్రులను,

మిగతా 2లో

విద్యార్థులకు కళాశాలలు

## హాల్ టిక్కెట్లు నిరాకరించరాదు

**జిల్లా కలెక్టర్ టీఎస్.చేతన్**



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** ఫీజు రీయింబర్స్మెంట్ సమస్యల కారణంగా ఏ విద్యార్థికి హాల్ టిక్కెట్లు నిరాకరించడం, తరగతులకు లేదా ప్రాక్టికల్ పరీక్షలకు హాజరుకాకుండా నిరోధించడం చేయరాదని జిల్లా కలెక్టర్ టీఎస్.చేతన్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీ సత్య సాయి జిల్లాలో డిగ్రీ, ఇంటర్మీడియట్ కళాశాలలలో విద్యార్థులకు హాల్ టిక్కెట్లు నిరాకరించడం, తరగతులకు లేదా ప్రాక్టికల్ పరీక్షలకు హాజరుకాకుండా నిరోధిస్తే సంబంధిత కళాశాలలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల ఫీజు చెల్లించకపోవడం వల్ల కొంతమంది డిగ్రీ, ఇంటర్ కళాశాల ల ప్రిన్సిపాల్స్ విద్యార్థులకు సర్టిఫికెట్లను ఇవ్వకపోవడం, వారిని పరీక్షలను రాయనీకపోవడం ఇలాంటి విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. విద్యార్థుల

మిగతా 2లో



రిజిస్ట్రేషన్ శాఖలో

## రింగ్ మాస్టర్..

### 08 భూములను మింగేస్తున్న అవినీతి అనకొండ..

- నాన్ కన్వర్షన్ భూములకు సైతం ప్లాట్లకు అనుమతులు..
- అసోసియేషన్ ను అడ్డుపెట్టుకొని జులుం ప్రదర్శిస్తున్న ఎస్ఆర్
- చోద్యం చూస్తున్న డిఆర్.. డిఐజి
- రాష్ట్ర కార్యాలయం నుంచి మెమోలు వచ్చిన బేఖాతర్..

04

కదిరి పురపాలక సంఘం

## కదిరి మున్సిపాల్టీకి తానే 'బాస్'..



మున్సిపల్ కార్మికుల హాజరువేస్తున్న ఉద్యోగీ వద్ద కూర్చొన్న ఉద్యోగి పరమేష్

### అంతా నా కనుసన్నల్లోనే జరగాలి

### సచివాలయాల శానిటేషన్ సిబ్బందికి వేధింపులు

- అంతా తాను సూచించినట్లు పనిచేయాలి సచివాలయాల శానిటేషన్ ఉద్యోగి హుకుం
- కనీసం రిజిస్టర్లో సంతకం, బయోమెట్రిక్ వేసిన దాఖలాలు కరువు
- ఆ ఉద్యోగికి ప్రతి రోజూ విందు, మందు ఉండాల్సిందేనట..

**కదిరిటౌన్, మేజర్న్యూస్ :** కదిరి మున్సిపాల్టీలో 36 మంది కౌన్సిలర్లలో చైర్మన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, ఎక్స్ అఫిషియో సభ్యులు, కో ఆప్షన్ సభ్యులతో పాటు మున్సిపల్ కమిషనర్తో పాటు పదుల సంఖ్యలో అధికారులు పనిచేస్తున్నారు. కానీ.. మున్సిపాల్టీలోని నిజాంవలీ కాలనీలోని14 వార్డు సచివాలయంలోశానిటేషన్ ఉద్యోగిగా పనిచేస్తున్న పరమేష్ కదిరి మున్సిపాల్టీకి తానే 'బాస్' అంటూ వ్యవహరిస్తున్నారని మున్సిపాల్టీలో పెద్ద ఎత్తున ఆరోపణలు విన్పిస్తున్నాయి. మున్సిపల్ శానిటేషన్లో పనిచేసే సదరు ఉద్యోగికి తాను

మిగతా 03

## బాధితులకు అండగా ఉంటాం

» మొదటి పేజీ తరువాయి



వారి కుటుంబ సభ్యులను జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు టీజీ.భరత్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, జిల్లా ఎస్పీ పి.జగదీష్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారితో జిల్లా ఇన్చార్జ్ మంత్రి మాట్లాడారు. డాక్టర్లు బాగా వైద్యం అందిస్తున్నారా, ప్రమాదం ఎలా జరిగింది అంటూ వివరాలు ఆరా తీశారు. మంత్రి టీజీ.భరత్ మాట్లాడుతూ గాయపడిన వారికి ఎలాంటి ఆందోళన వద్దని ధైర్యం చెప్పారు. చికిత్స ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. 24 గంటలు దాటిన తర్వాత బాధితులకు మళ్ళీ సిటీ స్కాన్ చేయాలని, అనంతరం కూడా ఇంకా చికిత్స అవసరమైతే ప్రభుత్వమే ఖర్చు భరిస్తుందని తెలిపారు. బాధితులకు మంచి చికిత్స అందించాలన్నారు. ఈ సందర్భంగా ప్రమాద వివరాలను, అనంతరం చికిత్సకి సంబంధించిన వివరాలను జిల్లా ఇన్చార్జ్ మంత్రికి జిల్లా కలెక్టర్ వివరించడం జరిగింది.

## విద్యార్థులకు కళాశాలలు హాల్ టిక్కెట్లు నిరాకరించరాదు

» మొదటి పేజీ తరువాయి

సర్టిఫికెట్లను ఎలాంటి హోల్డ్ చేయకూడదని ప్రభుత్వం గైడెన్స్ ఇచ్చిందని, ఎవరైనా కళాశాలల ప్రిన్సిపాల్స్ విద్యార్థుల సర్టిఫికెట్లను హోల్డ్ చేయడం చేస్తే సంబంధిత కళాశాలను బ్లాక్ లిస్టులో పెట్టడం, వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఫీజును కళాశాలల అకౌంట్ల లోకి జమ చేయడం జరుగుతుందని త్వరలో ప్రభుత్వం జీవో ఇవ్వడం జరుగుతుందన్నారు. కళాశాలలకు రావాల్సిన బకాయిలు ప్రభుత్వం చెల్లించడం జరుగుతుందన్నారు. ఏ కళాశాలలోనూ విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు పెట్టరాదని సూచించారు. కలెక్టర్ తెలిపారు

## 26న జిల్లా కౌలు రైతు సంఘం ధర్నాకు తరలిరండి

### జిల్లా కలెక్టరేట్ కేంద్రంగా కౌలు రైతుల ఆందోళన

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 26న జిల్లా కలెక్టరేట్ వద్ద చేపట్టనున్న ధర్నా కార్యక్రమానికి జిల్లావ్యాప్తంగా కౌలు రైతులు పెద్ద ఎత్తున తరలిరావాలని జిల్లా కౌలు రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు బాల రంగయ్య, రంగారెడ్డి, జిల్లా నాయకులు పెద్ద ముష్టూరు వెంకటేశులు, ప్రసాద్ నాయక్, అశ్వర్థ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కౌలు రైతు సంఘం నాయకులు వెంకటేశులు, రంగారెడ్డి విలేకరులతో మాట్లాడారు. కౌలు రైతుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు నాయకులు తెలిపారు. కౌలు రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఈ నెల 26న అనంత కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని చేపట్టినట్లు కౌలు రైతు సంఘం నాయకులు చెప్పారు. కౌలు రైతులకు కౌలు రైతు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. ఎటువంటి షరతులు లేకుండా బ్యాంకులో వ్యవసాయ రుణాలను మంజూరు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. పంటల బీమా తో పాటు పంట నష్టపరిహారం కౌలు రైతులకు వర్తింపచేయాలని తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్ల బిగింపు నిర్ణయాన్ని తక్షణమే విరమించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కరాటే పోటీలు మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందించిన సిఐ శివ గంగాధర్ రెడ్డి



**తాడిపత్రి, మేజర్ న్యూస్ :** విద్యార్థులను ఆదివారం సీఐ శివగంగాధర్ రెడ్డి అభినందించారు. తాడిపత్రి లోని మార్షల్ ఆర్ట్స్ జపాన్ షిటోరియో కరాటే ట్రైనింగ్ స్కూల్ విద్యార్థులు మంగళగిరి నేషనల్ కరాటే పోటీల్లో మెడల్స్ సాధించిన20 మంది విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా గెలుపొందిన మెడల్ సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కరాటే మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో నేర్చుకుంటూ డిస్ట్రిక్ లెవెల్ నుండి నేషనల్ లెవెల్ పాల్గొని విజేతలు కావడం ఎంతో గర్వకారణం అని కొనియాడారు.





## ఘనంగా నాయీబ్రాహ్మణ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** విద్య ద్వారానే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తామని విద్యార్థులకు ఎమ్మిగనూరు డీఎస్పీ మరూరు ఉపేంద్ర బాబు ఉద్బోధించారు. ఆదివారం జేఎన్ నగర్ జయమానెమ్మ కళ్యాణ మండపంలో ఉమ్మడి అనంతపురం జిల్లా నాయీబ్రాహ్మణ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నాయీబ్రాహ్మణ విద్యార్థుల ప్రతిభా పురస్కార కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు వెంకట రంగయ్య అధ్యక్షత వహించారు. జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీనివాసులు ( ఆర్టీసీ) సమన్వయం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముఖ్య అతిథులుగా ఎమ్మిగనూరు డీఎస్పీ మరూరు ఉపేంద్ర బాబు, సుబ్రహ్మణ్యం, విశిష్ట అతిథులుగా పివి రమణయ్య, మహిళా విభాగం అధ్యక్షురాలు ఉమామహేశ్వరి, బాల తాత, దేవ ప్రసాద్ రావు, ఏడుకొండలు, అనంతపురం రూరల్ ఎంపీడీవో పులివర్తి దివాకర్, డిప్యూటీ ఈఈ వివేకానంద స్వామి, కార్పొరేటర్ శేఖర్ బాబు, డైరెక్టర్లు ఆదినారాయణ, కొండన్న, మాజీ డైరెక్టర్లు శ్రీనివాసులు, ఎల్లనూరు ప్రసాద్, ఎంవి రమేష్ బాబు, ఎం రామాంజనేయులు, అసోసియేషన్ గౌరవాధ్యక్షులు సుబ్రహ్మణ్యం, గౌరవ సలహాదారులు శివప్రసాద్, హాజరయ్యారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 2023-24 విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 50 మంది విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు, సర్టిఫికెట్లు, నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. విద్య ద్వారానే ఏదైనా సాధించవచ్చునన్నారు. విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని క్రమశిక్షణ పట్టుదలతో కృషి చేస్తే అత్యుత్తమ స్థానాల్లో స్థిరపడుతారని పేర్కొన్నారు. విద్యార్జన తో పాటు సామాజిక సేవ చేయడం ద్వారా జీవితంలో ఉన్నత పౌరులుగా ఎదుగుతారని సూచించారు. బాగా చదువుకొని తల్లిదండ్రులకు, నాయీ బ్రాహ్మణ జాతికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వెలుగు శ్రీనిధి డైరెక్టర్ అనిమేష్ బాబు, శివశంకర్, విజయనగరం నాగరాజు, జేవి రమణ, శంకర్ నారాయణ, నాగరాజు, సాంబశివుడు, శివయ్య, సత్యనారాయణమ్మ, మమత, ఉషాదేవి తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా విశ్వవిఖ్యాత నటసార్వ భౌమ ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ సంరంభం..



### అనంతలో అపూర్వ స్వరనీరాజనం

### అలనాటి పాటలను మధుర గానంతో అలరించిన గాయకులు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** విశ్వ విఖ్యాత నటసార్వభౌముడు, తెలుగు వారి ఆరాధ్య దైవం, నటరత్న పద్మశ్రీ నందమూరి తారకరామారావు 75వ వసంతాల సినీ వైభవాన్ని పురస్కరించుకుని నందమూరి అభిమానుల ఆధ్వర్యంలో స్థానిక లలిత కళాపరిషత్ సౌజన్యంతో అనంతపురము లలిత కళాపరిషత్ ప్రాంగణంలో ఎన్.టి.ఆర్. వెండితెర వజ్రోత్సవ సంరంభాన్ని ఆదివారం సాయంత్రం అట్టహాసంగా నిర్వహించారు. తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీక, తెలుగుదనానికి చిరునామా కోట్లాది ప్రజల గుండెల్లో ఆరాధ్యదైవంగా సుస్థిర స్థానం సంపాదించుకున్న ఎన్.టి.ఆర్. 1949వ సంవత్సరం నవంబర్ 24న మన దేశం చిత్రంలో తన సినీ రంగ ప్రవేశంతో ప్రస్థానాన్ని ప్రారంభించి, 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మహానటుడిని స్మరిస్తూ ఎన్.టి.ఆర్. చలనచిత్ర గీతాల స్వర నీరాజనాన్ని అనంత నగర ప్రజలకు అందించారు. కార్యక్రమంలో అనంత కళాకారులు, నందమూరి అభిమానుల ఆధ్వర్యంలో ప్రముఖ గాయనీగాయకులు తమ పాటలతో అలరించారు. ఈ స్వరనీరాజన కార్యక్ర మంలో విశిష్ట అతిథిగా లలిత కళాపరిషత్ కార్యదర్శి జి. పద్మజ హాజరయ్యారు. సీనియర్ గాయకులు పాలసముద్రం నాగరాజు, ఆచార్య సుధాకర్ బాబు, బాలమురళీ, బృంద రామాంజి విజయలక్ష్మి జ్యోతి పగడాల లక్ష్మి కవిత లక్ష్మీనారాయణ జివిరామయ్య తమ మధురగానంతో ఆకట్టుకున్నారు.

## ఘనంగా కనకదాసు జయంతి వేడుకలు

**కణేకల్లో, మేజర్ న్యూస్ :** కణేకల్ మండల కేంద్రం నందు కురువ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కనకదాసు జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కనకదాసు చిత్రపటాన్ని ట్రాక్టర్ పై అలంకరించి డీజేలో కనకదాసు పాటలు ఆలపిస్తూ పట్టణ ప్రధాన వీధుల గుండా గొప్ప ర్యాలీ నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో హారతులు పట్టారు. ఈ కార్యక్రమంలో కురుబ సంఘం సభ్యులు ఎస్.కె మల్లికార్జున, అల్లూరు చిక్కన్న తిప్పే స్వామి, తిమ్మరాజు, నరసింహులు, గోవర్ధన్, మంజు తదితరులు పాల్గొన్నారు.



## బూదగవి సూర్యనారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని పురాతన బూదగవి సూర్యనారాయణ స్వామి ఆలయములో కొలువైన ఆదిత్యునికి అర్చకులు ప్రకాష్ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం వేకువజామునే సూర్యనారాయణ స్వామి మూలమూర్తికి పంచామృతాభిషేకం నిర్వహించి, అనంతరం తైలాభిషేకం, సుగంధ పుష్పాల అలంకరణ, విశిష్ట పూజలు జరిపారు. తదుపరి భక్తులకు ఆదిత్యుని దర్శన భాగ్యం కల్పించి వారి పేరు మీద ప్రత్యేక పూజలు జరిపి వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. సూర్యనారాయణ స్వామి దర్శనార్థం పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. అతి పురాతన దేవాలయంగా పేరొందిన సూర్యనారాయణ స్వామి ఆలయంలో భక్తులు ఆదివారం సూర్యుడు ఉదయిస్తున్న సమయాన దర్శించుకుని స్వామికి తైలాభిషేకం జరిపి, విశిష్ట పూజలు ఆచరిస్తే ఆయురారోగ్యాలు ప్రాప్తిస్తాయని ఇక్కడి భక్తుల విశ్వాసం. అందుకే స్వామి దివ్య దర్శనం కోసం ప్రతి ఆదివారం జిల్లాలోని పలు ప్రాంతాల నుంచే కాకుండా కర్ణాటక రాష్ట్రం నుంచి భక్తులు విశేషంగా తరలివచ్చి తమ మొక్కులు తీర్చుకోవడం ఇక్కడి ఆనవాయితీ. సూర్య దేవాలయం చెంతనే కొలువుదీరిన మహా శివునికి అర్చకులు మల్లికార్జున స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపారు. లింగ రూపంలో వెలసిన పరమేశ్వరునికి ఉదయాన్నే రుద్రాభిషేకం, పుష్పాలంకరణ, విశిష్ట పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులకు మహా శివుని దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. భక్తులు పెద్ద ఎత్తున స్వామిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు.

## ఉరవకొండ ఎస్సై జనార్దన్ నాయుడును కలిసిన తెదేపా నాయకులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఉరవకొండ అర్బన్ ఎస్ఐగా ఇటీవల బాధ్యతలు తీసుకున్న జనార్ధన్ నాయుడును తెదేపా నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్, పంచాయితీ వార్డు సభ్యులు చేజాల ప్రభాకర్ తెదేపా శ్రేణులతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం ఎస్సై జనార్ధన్ నాయుడు ను కలిసిన తెదేపా నాయకులు ఆయనను శాలువతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఉరవకొండ అర్బన్ పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని ఆకాంక్షించారు. బాధితుల పట్ల అండగా నిలవాలని కోరారు. ఎస్సై జనార్దన్ నాయుడు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా తన వంతు విధులు నిర్వర్తిస్తానని చెప్పారు. అసాంఘిక కార్యకలాపాలను ప్రోత్సహించేది లేదని, అలాంటి వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, బూత్ కన్వీనర్ లు డోనపర్తి ప్రతాప్, బోయ జగన్నాథ్, బండా శేఖర్, దేవరకొండ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారికి ఎమ్మెల్యే పరామర్శ

**అధైర్య పడవద్దు.. ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా**

**మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియాతో పాటు అన్ని విధాలా ఆదుకుంటాం..**



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా గార్లదిన్నె వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మంది చనిపోవడం చాలా బాధాకరమని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఈ ప్రమాదంలో గాయపడి సవేరా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ఆయన జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, శింగనమల టూ మెన్ కమిటీ సభ్యులు నరసానాయుడు, కేశవరెడ్డిలతో కలిసి పరామర్శించారు. సవేరా ఆసుపత్రికి ఆదివారం ఉదయాన్నే వెళ్లి బాధితుల ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. అలాగే కుటుంబ సభ్యులను ఓదార్చారు. అధైర్య పడవద్దని ప్రభుత్వ అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. పుట్లూరు మండలం ఎల్లుట్ల గ్రామానికి చెందిన దినసరి కూలీలు పొట్టకూటికోసం వచ్చి ఇలా రోడ్డు ప్రమాదానికి గురికావడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటికే ఈ ప్రమాదంలో 8మంది చనిపోయారన్నారు. మిగిలిన వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు చెప్పారన్నారు. మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐదు లక్షల చొప్పున ప్రభుత్వం ఎక్స్గ్రేషియా గా ప్రకటించిందని.. వారి కుటుంబాలకు భవిష్యత్తులో ప్రభుత్వం కూడా అండగా ఉంటుందని చెప్పారు. గాయపడ్డ వారిని పూర్తిస్థాయిలో ఉచితంగా వైద్యం అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకుడు గంగారామ్, మాజీ కార్పొరేటర్లు సరిపుటి రమణ, రాజారావు, కురుబ నారాయణస్వామి, సరిపూటి శ్రీకాంత్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కదిరి మున్సిపాల్టీకి తానే 'బాస్'..

▸▸ మొదటి పేజీ తరువాయి

చేయాల్సిన విధులు పూర్తిగా మరిచిపోయి.. మున్సిపాల్టీకి తానే బాస్ అన్న రీతిలో ఆయన వ్యవహారం కొనసాగుతోంది. వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా మున్సిపాల్టీలో శానిటేషన్ ఉద్యోగులను నియమించారు. అయితే ఉద్యోగి పరమేష్ వల్ల మున్సిపాల్టీలోని మిగిలిన శానిటేషన్ ఉద్యోగులపై తీవ్ర స్థాయిలో వేధింపులకు పాల్పడుతునట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. తాను విధులు నిర్వహించాల్సిన వార్డును వదిలేసి, మిగిలిన వార్డు సచివాలయాల్లోకి వెళ్లి అక్కడ పనిచేస్తున్న సిబ్బందిని బూతులు దూషించడంతో పాటు తాను చెప్పినట్లు పనిచేస్తేనే మీరు బాగుంటారు లేదా మీకు చుక్కలే చూపిస్తా.. అని హుకుం జారీ చేస్తున్నట్లు పలువురు ఉద్యోగులు వాపోతున్నారు. వార్డులోని రిజిస్టర్ల తనిఖీలు, మున్సిపల్ కార్మికులకు హాజరు ఆయన వేస్తారంట.. మిగిలిన వారు వేస్తే ఆయనకు ఇగో ను దెబ్బతీనట్లు ఫీల్ అవుతారంట ఇది కదిరిలో మున్సిపాల్టీలో నిత్యకృత్యంగా జరుగుతోందని మున్సిపల్ వార్డు సచివాలయ ఉద్యోగుల ఆరోపణ. మున్సిపాల్టీలోని పలువురు ఉన్నత అధికారులు సచివాలయ వార్డు శానిటేషన్ ఉద్యోగి పరమేష్కు వత్తాసు పలకడమే ఇందుకు నిదర్శనం. ఆ ఉద్యోగికి మిగిలిన శానిటేషన్ ఉద్యోగులు విందు, మందు ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో ఆయనకు కోపం వస్తే.. మున్సిపల్ అధికారులచే చీవాట్లు పెట్టిస్తారంట. ఇటీవల కాలంలోనే పరమేష్ వేధింపుల వల్ల ఓ ఉద్యోగికి ఆత్మహత్యాయత్నంకు పాల్పడగా..అందుకు కారణం శానిటేషన్ ఉద్యోగి పరమేష్ కారణమంటూ సూసైడ్ నోట్ రాస్తే.. మున్సిపల్ అధికారులతో కలిసి ఆత్మహత్యయత్నానికి పాల్పడిన ఉద్యోగిపైనే కేసు సైతం పెట్టించారు. అంతే కాకుండా మున్సిపాల్టీకి సంబందించిన జేసీబీ మరమ్మత్తులకు నోచుకొని ప్రస్తుతం షెడ్కు చేరింది. అయితే ఆ జేసీబీ ప్రస్తుతం వార్డులలో పనులు చేస్తోందని, అందుకు డీజల్ బిల్లులు పెడుతున్నట్లు సమాచారం. ఇలా కొన్ని నెలలుగా వేలాది రూపాయలు మున్సిపల్ అధికారుల చేత బిల్లులు చేయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. అలాగే పట్టణంలో దోమల నివారణకు వారం రోజుల పాటు ఫాంగింగ్ చేశారని పలువురు సచివాలయాల కార్యదర్శులు, శానిటేషన్ సిబ్బంది పేర్కొంటుంటే.. జూన్ నెల నుండి నవంబర్ నెల వరకు ఫాంగింగ్ మిషన్ల డీజల్ బిల్లులు పెట్టినట్లు మున్సిపల్ అధికారులు పేర్కొంటున్నారు. అలాగే మున్సిపల్ వాహనాలకు డీజల్ నింపే పెట్రోల్ బంక్ వద్ద వాహనాలకు తక్కువగా డీజల్ పట్టించి, ఎక్కువ మొత్తంలో బిల్లులు చేస్తున్నట్లు ఆ ఉద్యోగిపై ఆరోపణలు విన్పిస్తున్నాయి. మున్సిపాల్టీలో శానిటరీ ఇన్స్పెక్టర్ విధుల్లో చేరినా కూడా ఈ ఉద్యోగి పెత్తనమేమిటి? పలువురు ప్రశ్నిస్తున్నారు. జిల్లా కలెక్టర్, కదిరి మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఉన్నతాధికారులు స్పందించి కదిరి మున్సిపాల్టీలోని శానిటేషన్లో తతంగపై దృష్టి సారించి, ఆపై చర్యలు తీసుకోవాలని అన్ని వార్డుల సచివాలయాలి శానిటేషన్ ఉద్యోగులు కోరుతున్నారు.

## అదుపుతప్పి కల్వర్టును ఢీకొన్న ద్విచక్ర వాహనం

**ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాలువపల్లి గ్రామం వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి కల్వర్టునుఢీకొనడంతో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు అయినా సంఘటన ఆదివారం చోటుచేసు కుంది, పోలీసులు తెలిసిన వివరాల మేరకు అనంత పురం పట్టణానికి చెందిన ముషీర్, చోటు ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంలో పనిమీద వాళ్ళ అమ్మమ్మ ఊరైన గోళ్ళ గ్రామానికికు వెళ్లి తిరుగు ప్రయాణం లో కాలువ పల్లి గ్రామ సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి కల్వర్టును ఢీకొనడంతో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు అవడంతో పోలీసులు 108లో అనంతపురము ఆసుపత్రికి తరలించిడము జరిగింది.

## శ్రీ పొలంరాజుల స్వామివారికి కార్తీకమాసం సందర్భంగా ప్రత్యేక పూజలు





**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** చిలమత్తూరు మండలం ఎర్ర కొండ ఫారెస్ట్ వెలసిన శ్రీ పొలం రాజుల స్వామివారిని కార్తీకమాసం సందర్భంగా బీసీ కాలనీ యూత్ సమక్షంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వనభోజనాలు ఏర్పాటు చేశారు. స్వామివారిని దర్శించుకొనుటకు పెద్ద ఎత్తున భక్తాదులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ భాస్కర్ బి నాగేంద్ర, మల్లికార్జున, బి హరి, జి నాగేంద్ర, విజయ్, ఆనంద్, మధుగిరి, నాగరాజు, ఓబులేష్, రంగనాథ్, శ్రీనివాసులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బలిజ సంఘం ఆధ్వర్యంలో వనభోజనల మహోత్సవం

**కోలాహలంగా సాంస్కృతిక కార్యక్రమాలు**





**కుందుర్పి, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం శ్రీకృష్ణదేవరాయ బలిజసంఘం ఆధ్వర్యంలో ఆదివారం వనభోజన మహోత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండుగ నిర్వహించారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ కేంద్రంలోని శ్రీకృష్ణదేవరాయ బలిజ కళ్యాణమండపంలో కళ్యాణదుర్గం శ్రీకృష్ణదేవరాయ బలిజసంఘం మరియు రాయల్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వందలాది మంది బలిజసోదరులు పాల్గొన్నారు. కార్తీక మాసంలో ఉసిరి చెట్టుకింద వనభోజన మహోత్సవం ఏర్పాటు చేయాలన్న మంచి కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ ఉసిరిచెట్టు కిందభోజనం, వనభోజనాల ప్రత్యేకతను కులపెద్దలు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రతి బలిజసోదరి, సోదరులు కార్తీక దీపం నివెలిగించి కళ్యాణమంటపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేకపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. రాజకీయాలకతీతంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలనుంచి హాజరైన బలిజలందరు కార్తిక వనమహోత్సవ భోజన కార్యక్రమం పాల్గొన్నారు.

## ఫిర్యాదుదారులు ఆధార్ కార్డుతో రావాలి :జిల్లా ఎస్పీ

**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** ప్రతి సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్) కార్యక్రమానికి వచ్చే అర్జీదారులు ఆధార కార్డు తప్పనిసరిగా తీసుకు రావాలని జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ ఆదివారం ఓ ప్రకటన లో తెలిపారు. ప్రతి సోమవారం లేదా ఎప్పుడైనా జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరిగే ప్రజా ఫిర్యాదులు - పరిష్కారాల వ్యవస్థ కార్యక్రమానికి వచ్చే ఫిర్యాదు దారులు తప్పనిసరిగా తమ ఆధార్ కార్డు వెంట తీసుకుని రావాలని జిల్లా ప్రజలు ఈ విషయం గమనించి సహాకరించలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## అనంత తో పాటు 20 జిల్లాల్లో ఘననీయంగా నెట్వర్క్ పెంచిన విఐ

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ - తెలంగాణలోని 20 కి పైగా జిల్లాల్లో తమ నెట్వర్క్ న్ను గణనీయంగా మెరుగు పరచినట్లు దిగ్గజ టెలికాం ఆపరేటర్ వి ఐ ప్రకటించింది. అనంతపురం తో పాటు హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, కాకినాడ, రాజమహేంద్రవరం, కర్నూలు, కడప, ఏలూరు, ఒంగోలు, నంద్యాల, ప్రొద్దుటూరు, భీమవరం, తెనాలి, మచిలీపట్నం, నరసరావుపేట, ఆదోని, తాడిపత్రి, హిందూపురం, గుంతకల్లు, గుడివాడ, ధర్మవరం, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి మొదలైన కీలక ప్రాంతాల్లో 3,450 ప్లస్ సైట్లలో సమర్ధమంతమైన 900 ఎం హెచ్ జెడ్ స్పెక్ట్రంను విజయవంతంగా వినియోగంలోకి తెచ్చింది. ఈ సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడం వల్ల వి ఐ వినియోగదారులు, ముఖ్యంగా పట్టణ ప్రాంతాలు అలాగే జనసాంద్రత ఎక్కువగా ఉండే ప్రాంతాల్లోని వారు, మెరుగైన ఇండోర్ నెట్వర్క్ అనుభవాన్ని పొందగలుగుతారు. దీనితో పాటు విఐ గిగానెట్ నెట్వర్క్ ద్వారా యూజర్లకు వేగవంతమైన డేటా స్పీడ్ను అందించేలా ఈ రాష్ట్రాల వ్యాప్తంగా 5,000 ప్లస్ సైట్లలో 2500 ఎంహెచ్ జెడ్ బ్యాండ్లో నెట్వర్క్ సామర్థ్యాన్ని రెట్టింపు చేసుకునే దిశగా విఐ తమ స్పెక్ట్రంను 10 ఎం హెచ్ జెడ్ నుంచి 20 ఎం హెచ్ జెడ్ కి పెంచుకుంది.

## నేడు కళ్యాణదుర్గంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

▸▸ మొదటి పేజీ తరువాయి

అర్జీలను స్వీకరించడం జరుగుతుందన్నారు. కళ్యాణదుర్గం డివిజన్ ప్రజలు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ద్వితీయ స్థాయి అధికారులు పాల్గొంటారన్నారు.

## జిల్లాస్థాయిలో వ్యాసరచన పోటీలలో బెలుగుప్ప విద్యార్థికి ప్రథమ బహుమతి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని టి మధు శనివారం అనంతపురం రాజేంద్ర మున్సిపల్ హై స్కూల్ నందు జిల్లాస్థాయి (నవంబర్ 26, రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమంపై) వ్యాసరచన పోటీ పరీక్షలు నిర్వహించగా జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సంపాదించిన విద్యార్థిని మధును ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్, ఉపాధ్యాయ బృందం ప్రత్యేక అభినందనలు తెలిపారు. అలాగే ప్రథమ స్థానంలో బహుమతి రావడానికి కృషి చేసినటువంటి సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఇమామ్ సాబ్ ను మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.వెంకటప్రసాద్ను ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ తరపునుంచి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు.

## సోమలాపురంలో కనకదాసు జయంతి వేడుకలు



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్:** మండలంలోని సోమలాపురం గ్రామంలో కనకదాసు జయంతి వేడుకలను ఆదివారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కురుబ శంకర్ , కురుబ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం దిగ్భ్రాంతికరం : మాజీ ఎమ్మెల్యే యామినిబాల



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదం దిగ్భ్రాంతికరమని టిడిపి మహిళా నేత శింగనమల నియోజకవర్గ మాజి ఎమ్మెల్యే యామినిబాల పేర్కొన్నారు. పుట్లూరు మండలం వెల్లుట్ల గ్రామంలోని మృతుల అంత్యక్రియలలో యామినిబాల పాల్గొన్నారు. గార్లదిన్నె మండలం తలగాసిపల్లి సమీపంలోని జాతీయ రహదారిపై బస్సు - ఆటో ఢీకొన్న ప్రమాద ఘటనలో కూలీలు మృతి చెందడం బాధకరమని ఆమె తెలియజేశారు.మృత దేహాలను మరియు మృతుల కుటుంబాలను చూసి ఆమె కంటతడి పెట్టారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకునేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చిస్తామని ఆమె తెలియజేశారు.మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే కఠిన చర్యలు తప్పవ్

### ఉరవకొండ అర్బన్ ఎస్ఐ జనార్ధన్ నాయుడు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణముతో పాటు మండల వ్యాప్తంగా డీజిల్ ఆటో, పెట్రోల్ ఆటోలు పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఉరవకొండ అర్బన్ ఎస్ఐ జనార్ధన్ నాయుడు ఆటో డ్రైవర్లను హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గుంతకల్లు డిఎస్పి పర్యవేక్షణలో ఉరవకొండ ఎస్సై జనార్ధన్ నాయుడు ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత నియంత్రణపై అవగాహన కల్పించారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు.

ప్రతి ఒక్కరూ లైసెన్సులు కలిగి ఉండాలని, పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలో ఎక్కించరాదని తెలిపారు. అతివేగం ప్రమాదకరమని, దీంతో రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రయాణికుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని, వారి కుటుంబాలను సైతం రోడ్డున పడేందుకు తమరే కారణమవుతారని గుర్తు చేశారు. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తే ప్రయాణికులు తమ గమ్యస్థానానికి చేర్చిన వారవుతారని చెప్పారు. ముఖ్యంగా మద్యపానం సేవించి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని, ఆటోలను సీజ్ చేసి కేసును నమోదు చేస్తామని తెలిపారు. సాయంత్రం మండల పరిధిలోని కోనాపురం వద్ద ఎస్సై జనార్ధన్ నాయుడు పోలీస్ సిబ్బందితో కలిసి అనంతపురం బళ్లారి ప్రధాన జాతీయ రహదారిపై వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ అర్బన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






## అసలుకే ఎసరెట్టిన... హార్మోని"దొంగలు"!!

▸▸ మొదటి పేజీ తరువాయి

పలు డాక్యుమెంట్స్ పొందుపరిచి పలు కథనాలు ప్రచురించింది. అయితే చర్యలు తీసుకోవాల్సిన జిల్లాలోని దర్యాప్తు, నిఘా సంస్థల వ్యవహార శైలి కంటి తుడుపు చర్యలకే పాలకుల వత్తిళ్ల కారణంగా పరిమితం కావడాన్ని గమనించిన "మేజర్ న్యూస్" ఉన్నతంగా ఏపీ స్థాయిలో ఇంటెలిజెన్స్ అధికారులు ఆరా తీసేలా చొరవ చూపింది. అయితే కాంత, కనకం దెబ్బకు శునకాళ్ల మారారన్న విమర్శలను మూట కట్టుకుంటున్నారు పలువురు.



### " మేజర్ న్యూస్" నేటి దినపత్రికలో ప్రచురించిన కథనాలు...

జూన్ 28న హా హా హా.. సిటీ పలు బ్యాంకుల్లో మాయా రుణాలు!, జూన్ 25 ఆట కదా కేశవా...! జూలై 2న రూ. 100 కోట్ల నల్లధనంపై ఏపీ ఇంటెలిజెన్స్ ఆరా!, జులై 5న అబ్బబ్బ పోలీసు బాసులు, జూలై 10న అందరూ దొంగలే!, జూలై 27న గో గో.. హా హా.. ఆగస్ట్ 28 అందమైన హార్మోని, హా సిటీలో ఉలిక్కిపడ్డ వైద్యులు అంటూ పలు కథనాలను ఎంతో సాహసోపేతంగా ప్రభుత్వానికి రూ.కోట్లలో జరుగుతున్న నష్టాన్ని, ప్రభుత్వ ఆదాయపన్ను, జీఎస్టీ శాఖలకు ముసుగేసి సంపాదించుకుంటున్న వక్రమార్కుల అక్రమస్తులను ప్లాట్ నెంబర్లు, విల్లాలతో పాటు సర్వే నంబర్లను బహిర్గతం చేశాము. అయితే ఎన్ని చేసినా ఎన్ని ఆధారాలతో కథనాలు ప్రచురించిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మొద్దు నిద్ర నటించడం పలు అనుమానాలకు ఊతమిచ్చింది.

### అనంత కేంద్రంగా లాబియింగ్ మోసాలు ..

అనంత రూరల్ రాప్తాడు పరిధిలో ఏర్పాటైన ఈ హార్మోనిసిటీ ఓ పెద్ద మోసం. 2014 నుండి ప్రధాన పార్టీల నేతలను మోసం చేస్తూ విలువైన ప్లాట్లు, విల్లాలు ఎర చూపి నల్లధన పరులను బార్ల ద్వారాలు తెరిచి ఆహ్వానించారు. పలువురు ప్రముఖ మాజీ తాజా ప్రజా ప్రతినిధుల ఇందులో ఉండడంతో ఉన్నతంగా ఉన్నత అధికారులు చర్యలకు వెనుకడుగు వేశారన్న ఆరోపణలు బహిర్గతంగా ఉన్నాయి. ఇదిలా ఉంటే ఈ హార్మోని సిటీ వెనక వైపు నుండి చూస్తే ఒక నోటీసుతో కూడిన హెచ్చరిక బోర్డు కనిపిస్తుంది. ఇక్కడే అసలు కథ మొదలవుతుంది. చాలా వరకు ప్రభుత్వ భూమిని ఈ హార్మోనీ సిటీలోకి కలిపేసుకుని, భూమి తకరారు ఉండగానే ప్లాట్లు విక్రయాలు, విల్లాలు ఏర్పాటు చేయడం విశేషం. ఇదిలా ఉంటే నగరానికి చెందిన ఒక ప్రముఖ అడ్వకేట్ ఇందులో జరుగుతున్న మోసాలు కోర్టు ద్వారా బహిర్గతం చేసి కోర్టు ఆర్డర్స్ తోనే అందులో ఏర్పడిన అక్రమ భవనాలు( పంచాయతీ, అహుడా అడపాదడపా అనుమతులు ) తొలగింపుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని తెలిసింది. మరో విశ్లేషణాత్మక కథనంతో.. అసలు ఈ హార్మోనిసిటీకి నగరంలోని ఆ పాఠశాలకు లింకులు ఏమిటి? ఆ పాఠశాల కేంద్రంగానే లాబియింగ్ జరుగుతుందా? అసలు ఓనర్ ఎవరు? బిల్డర్ రవి చేస్తున్నా మోసాలు ఏమిటి? ఈ హార్మోని సిటీకి సంబంధించిన విషయాలను "మేజర్ న్యూస్" మరో కథనంలో బహిర్గతం చేస్తుందనీ తెలియజేస్తున్నాము.

## రిజిస్ట్రేషన్ శాఖలో రింగ్ మాస్టర్..




**నాన్ కన్వర్షన్ భూములకు సైతం ప్లాట్లకు అనుమతులు..**

**చోద్యం చూస్తున్న డిఆర్.. డిఐజి**

**అసోసియేషన్ ను అడ్డుపెట్టుకొని జులుం ప్రదర్శిస్తున్న ఎస్ఆర్**

### రాష్ట్ర కార్యాలయం నుంచి మెమోలు వచ్చిన బేఖాతర్..

**గుంతకల్లు మేజర్ న్యూస్ :** రిజిస్ట్రేషన్ శాఖలో రింగ్ మాస్టర్ గా మారిన ఆ సబ్ రిజిస్టర్ లీలలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. అనంతపురం నగరం తర్వాత అత్యంత ఖరీదు చేసే విలువైన భూములు ఉన్న గుంతకల్లు రిజిస్ట్రేషన్ శాఖను తన అవినీతి సామ్రాజ్యానికి అడ్డాగా మార్చుకున్న ఆ అధికారి భూ అనకొండగా మారి లెక్కకు మించి 08 భూములను తన సంతకంతో మింగేశాడు అంటే అతిశయోక్తి కాదు అతిశయం అంతకంటే కాదు. ఔను.. గుంతకల్ రిజిస్ట్రేషన్ సబ్ రిజిస్ట్రార్ గా వ్యవహరిస్తున్న ఆ అధికారి లెక్కకు మించి ఎన్నో 08 భూములను కాజేసిన వ్యవహారం ఇప్పుడు అదే శాఖలో దుమారం రేపుతోంది. గుంతకల్ పట్టణానికి అత్యంత సమీపాన సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఉన్న కసాపురం గ్రామంలో భర్త చనిపోయిన వెంటనే వితంతువైన అతని భార్యకు తెలియకుండా ఇతరులకు రిజిస్ట్రేషన్ చేయించడం టాక్ ఆఫ్ ది రిజిస్ట్రేషన్ శాఖ గా మారింది. ఇదే తరహాలో ఆలూరు రోడ్డు, గుంతకల్లు టు బళ్ళారి రోడ్డు లోని అనేక 08 భూములను, నాన్ కన్వర్షన్ ల్యాండ్‌లను నియమ నిబంధనలను అతిక్రమించి అవినీతికి పాల్పడ్డారు ఆ సబ్ రిజిస్టర్. అసోసియేషన్ ను అడ్డుపెట్టుకొని ఈ అధికారి జులుం చలాయిస్తున్నా.. చర్యలు తీసుకోవాల్సిన చర్యలు తీసుకోవాల్సిన జిల్లా రిజిస్టర్, డి ఐ జి చూద్దాం చూస్తుండడం వెనక ఆంతర్యం చెప్పనక్కరలేదు. గుంతకల్ సబ్ రిజిస్ట్రార్ వ్యవహారం ముదిరి పాకాన పడడంతో ఏకంగా ఐజి కార్యాలయమే స్పందించాల్సి వచ్చింది. ఇటీవలే ఆయన అవినీతి అక్రమాలకు సంబంధించి మెమోలు వచ్చినట్టు ఆ శాఖలోని అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం. ఏకంగా రాష్ట్రస్థాయి అధికారులే గుంతకల్ సబ్ రిజిస్ట్రార్ వ్యవహారంపై స్పందిస్తున్నారు అంటే మరి ఈయన రిజిస్ట్రేషన్ శాఖ రింగ్ మాస్టర్ కాక మరేమంటారు.

**గుంతకల్లు సబ్ రిజిస్టర్ అయినప్పటికీ.. అనంత పురం జిల్లా రిజిస్ట్రేషన్ శాఖలో ఏమి జరగాలన్న ఈయన శాసనం ఉండా ల్సిందే. మరి ఏంటి ఈ శాసనాలు.. డిఆర్, డిఐజి లను కూడా లెక్కచేయకుండా సాగించిన పలు వ్యవహారాలు ఆధారాలతో పాఠకుల ముందుకు మరో కథనంలో...**

## మృతుల కుటుంబ సభ్యులకు 5 లక్షల చెక్ లు అందజేసిన మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** మండలం, తలగాసిపల్లి క్రాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబ సభ్యులను ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పరామర్శించారు. మృతుల స్వగ్రామం ఎల్లుట్ల గ్రామానికి వెళ్ళి మృతి చెందిన కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చెక్కులను మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ లు అందజేశారు. కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోజిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ జగదీష్, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసా నాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు నిత్యవసర వస్తువుల పంపిణీ చేసి ఆదర్శంగా నిలుస్తున్న పోలండ్ మహిళ



**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి బాబా చూపిన సేవా మార్గాన్ని అనుసరిస్తూ పోలండ్ దేశానికి చెందిన క్రిష్టినా అనే సత్యసాయి భక్తురాలు నిత్యం సేవా కార్యక్రమాలు చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తోంది. సత్యసాయిబాబా భక్తురాలైన క్రిష్టినా ఏడాదికి ఒకటి లేదా రెండుసార్లు పుట్టపర్తికి విచ్చేసి ఇక్కడే కొంతకాలం పాటు ఉండి నిరుపేదలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తోంది. పుట్టపర్తికి వచ్చిన ప్రతిసారి పేదలు ఉంటున్న ప్రాంతానికి వెళ్లి వారికి తన వంతు సాయం అందిస్తోంది. ఈ క్రమంలోనే బుధవారం పుట్టపర్తిలో నిరుపేదలకు 10రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేసింది. అందరినీ ప్రేమించు అందరినీ సేవించు అన్న బాబా సూక్తిని నిజం చేస్తూ ఆమె నిరుపేదలకు సహాయ సహకారాలు అందిస్తున్న క్రిష్టినా దాతృత్వాన్ని పలువురు ప్రశంసిస్తున్నారు.

## శ్రీవారి ఆర్జిత కళ్యాణోత్సవం



కదిరి, మేజర్ న్యూస్: పట్టణంలోని శ్రీమద్ ఖాద్రి లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో శ్రీదేవి భూదేవి సమేత వసంత వల్లభుడు స్వామివార్ల ఆర్జిత కళ్యాణోత్సవం ను ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి వైశాగమున ఆగం శాస్త్రం ప్రకారం మొదటగా పుణ్యావాచనం, విశ్వకేన ఆరాధన, కలశారాధన, నవగ్రహ ఆరాధన, యజ్ఞోపవీత పూజ, కంకణ ధారణ, పుష్పాలంకరణ, మాంగళ్య ఆరాధన, హెూమం, గోత్ర ప్రవర పటణము, మంగళాష్టకం పటణము, పూర్ణాహుతి, ఆస్థాన పూజ కార్యక్రమాలతో పాటు స్వామివారికి నైవేద్యం సమర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులతో పాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారి కల్యాణోత్సవాన్ని తిలకించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అర్చకులు అందజేశారు.

## కవి కుంచెశ్రీకి లేపాక్షి ఫౌండేషన్ సత్కారం



**అనంతపురం మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా గ్రంథాలయంలో లేపాక్షి ఫౌండేషన్ వారు ఆదివారం నిర్వహించిన అనంత కవితోత్సవం జాతీయ శతాధిక కవి సమ్మేళనం లో వివిధ రాష్ట్రాల నుంచి కవులు, రచయితలు, కళాకారులు 100 మందికి పైగా హాజరయ్యారు. వీరిలో అనంతపురం జిల్లా, పామిడి మండలం, ఎద్దులపల్లి గ్రామం కు చెందిన కవి, రచయిత, చిత్రకారుడు, ఉపాధ్యాయుడు అయినటువంటి కుంచెశ్రీ కూడా పాల్గొన్నారు. వారు ఈ శతాధిక కవి సమ్మేళనంలో "సీమ బతుకు చిత్రం" అనే అంశం పైన కవి సమ్మేళనంలో కవితా గానం చేశారు. అనంతరం కవి కుంచెశ్రీ ని అనంత కవితోత్సవం జాతీయ శతాధిక కవి సమ్మేళనకు అతిథిగా విచ్చేసిన కళారత్న పొట్లూరి హరికృష్ణ , లేపాక్షి ఫౌండేషన్ టీం వారు ప్రశంసా పత్రం, జ్ఞాపిక, దృశ్యాలువతో ఘనంగా సత్కరించారు.

## వ్యాయామంతో మంచి ఆరోగ్యం : ఆర్డీవో




ధర్మవరం మేజర్ న్యూస్: వ్యాయామంతో పాటు సరైన ఆహారపు అలవాట్లు కూడా మనిషి ఆరోగ్యంగా ఉండటానికి ఎంతో అవసరమని ఆర్డీఓ మహేశ్ పేర్కొన్నారు. ఆదివారం ధర్మవరం సైక్లింగ్ అండ్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో వాక్ ఏ థాన్( వాకింగ్) కార్యక్రమాన్ని ఆర్డీఓ ప్రారంబించారు. ఈ కార్యక్రమం స్థానిక బాలుర ఉన్నతపాఠశాల నుంచి పోతుకుంట రోడ్డులోగల ప్రియదర్శిని వరకు నిర్వహిం చి తిరిగి అక్కడి నుంచి కాలేజ్ సర్కిల్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో డీసీవీసీ గౌరవాధ్యక్షులు రామాంజి నేయులు, సభ్యులు గోరకాటి పెద్దారెడ్డి, దాత జింకారామాంజినేయులు పాల్గొన్నారు.

## శోకసంద్రంలో ఎల్లుట్ల....

**- బాధిత కుటుంబాలను పరామర్శించిన ఆలూరు సాంబశివారెడ్డి..**

**- మృతులకు రూ.10 వేలు ఆర్థిక సహాయం**

పుట్లూరు మేజర్ న్యూస్ :గార్లదిన్నె మండలం తలగాసిపల్లి క్రాస్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో వ్యవసాయ కూలీల మృతి పై అనంతపురం వైఎస్సార్సీపీ నేత ఆలూరు సాంబ శివారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన శింగనమల వైసీపీ సమన్వయకర్త వీరాంజనేయులు, ఎంపీపీ రాఘవరెడ్డి, జడ్పిటిసి గోపాల్ రెడ్డితో కలిసి పుట్లూరు మండలం ఎల్లుట్ల గ్రామానికి వైసిపి నాయకులతో కలిసి వెళ్లి మృతులకు నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.మృతుల కుటుంబాలను పరామర్శించి భరోసా కల్పించారు. తక్షణ సహాయం కొరకు ఒక్కో మృతుడి కుటుంబానికి రూ.10 వేలు అందజేశారు.ఆలూరు సాంబ శివారెడ్డి మాట్లాడుతూ.. ఈ ఘటన చాలా బాధాకరమని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందాలని కోరారు. బాధిత కుటుంబ సభ్యులను ప్రభుత్వం మరింత ఆదుకోవాలని కోరారు.



## శ్రీ మౌనగిరి హనుమత్ క్షేత్రాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేస్తాం..

**- ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ హామీ..**

**- 7వ వార్షికోత్సవం సందర్భంగా స్వామి వారికి పట్టు వస్త్రాల సమర్పణ..**

**- ప్రత్యేక పూజలు నిర్వహించిన సునీత, శ్రీరామ్-జ్ఞాన దంపతులు..**

**రామగిరి మేజర్ న్యూస్:** హంపాపురం సమీపంలోని శ్రీ మౌనగిరి హనుమత్ క్షేత్రాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. 39 అడుగుల ఎత్తు, 150 టన్నుల బరువుతో ఏకశిల ఆంజనేయస్వామి విగ్రహంతో ఏర్పాటైన మౌనగిరి క్షేత్రం 7వ వార్షికోత్సవంలో ఆదివారం పరిటాల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పరిటాల సునీతతో పాటు పరిటాల శ్రీరామ్, జ్ఞాన దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ పరిసరాలన్నీ పరిశీలించారు. ఇక్కడ భక్తులకు అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని నిర్వాహకులు ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకొచ్చారు. ఈసందర్భంగా సునీత మాట్లాడుతూ మౌనగిరి క్షేత్రాన్ని పర్యాటకం గా అభివృద్ధి చేస్తామన్నారు. ఇక్కడ భక్తులకు అవసం



ˇమైన గదులు, తాగునీరు, టాయిలెట్స్ వంటి సౌకర్యాలు కల్పిస్తామన్నారు. అలాగే జాతీయ రహదారి నుంచి మౌనగిరి క్షేత్రం వరకు రోడ్డు కూడా వేయిస్తామని సునీత అన్నారు...

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు : డిఆర్ఓ మలోల



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** మన జీవితంలో ఎన్ని అడ్డంకులు అవరోధాలు ఎదురైనప్పటికీ చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని విద్యతోనే మనకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని డిఆర్ఓ మలోల అన్నారు. ఈ దినం బాల సదన్ లో భగవాన్ సత్యసాయి జన్మదిన శత జయంతి సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి నూతన దుస్తుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో ఎన్నో అడ్డంకులు అవరోధాలు ఏర్పడినప్పటికీ కృంగిపోకుండా మానసిక ధైర్యం పెంచుకొని ఇటువంటి కష్టపరిస్థితులని ఎదుర్కొని జీవితంలో ముందుకు పోవాలని ఆయన తెలిపారు . మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రజల డైరెక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ ఇక్కడ ఉన్న పిల్లలకు కావలసిన అన్ని సదుపాయాలు ను,వస్తువులను ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఏర్పాటు చేస్తున్నామని ఈ విషయంలో సాయి ట్రస్ట్ సేవలు ముందు ఉంటుందని సాయి ట్రస్ట్ సేవలు అభినందనీయమని ఆమె అన్నారు. సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ్ సాయికుమార్ మాట్లాడుతూ భగవాన్ సత్యసాయి శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల నవంబర్ నుండి వచ్చే సంవత్సరం నవంబర్ వరకు నూరు సేవా కార్యక్రమాల్ని చేయదల్చామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉరవకొండ చెందిన కళాసాగర్ క్లాత్ స్టోర్స్ యజమాని బాబా భక్తులుసాయి శిరీష్ ఆర్థిక సాయం అందించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్జున్ రామాంజనేయులు సాయి ట్రస్ట్ సభ్యులు రాఘవేంద్ర నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### ఆలయాధికారిగా బాధ్యతలు తీసుకుందే హద్దు...

# నిత్యం విధులకు డుమ్మా

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని విడపనకల్లు మండలం పాల్తూరు ఉండబండ వీరభద్ర స్వామి దేవాలయం కార్యనిర్వాణాధికారి నిత్యం విధులకు డుమ్మా కొడుతున్నారన్నా జిల్లా దేవదాయ శాఖకు పట్టడం లేదా అని పరిసర ప్రాంతాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఆలయ పర్యవేక్షణ, స్వామివారి నిత్య పూజలు, స్వామి దర్శనార్థం వచ్చిన భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ఆయనకు లేదా అని భక్తాదులు వాపోతున్నారు. దేవదాయ శాఖ నుంచి ప్రతి నెల వేల రూపాయల జీతాలు తీసుకుంటే సరిపోతుందా, రోజు విధులకు రావాలన్న కనీస బాధ్యత ఆయనకు లేకుంటే ఎలాగని, జిల్లా దేవదాయ శాఖ అధికారులకు సైతం దేవాలయ కార్యనిర్వాహణ అధికారుల పని తీరుపై కనీస పర్యవేక్షణ కరువైందని పెద్ద ఎత్తున ప్రజలు ఆరోపిస్తున్నారు. పెన్నహెూబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చి దాదాపు రెండు నెలల క్రితం ఉండబండ వీరభద్ర స్వామి కార్యనిర్వాహణ అధికారిగా( 2024 సెప్టెంబర్ 30 సోమవారం) ఇక్కడి బాధ్యతలు తీసుకున్నారని, అప్పటినుంచి పట్టుమని పది రోజులు కూడా ఆలయానికి రాకుండా విధులకు డుమ్మా కొడుతున్నట్లు భక్తాదులు విమర్శిస్తున్నారు. బాధ్యతలు చేపట్టాక కేవలం మూడు సార్లు విధులకు వచ్చినట్లు సమాచారం. ఉండబండ వీరభద్ర స్వామి దర్శనార్థం జిల్లా నుంచే కాకుండా కర్ణాటక రాష్ట్రం నుంచి భక్తులు పెద్ద ఎత్తున వచ్చి తమ మొక్కులు తీర్చుకోవడం ఇక్కడి ఆనవాయితీ. అర్చకులు సైతం స్వామి వారికి నిత్య పూజలు జరిపి భక్తులకు స్వామి దర్శనం కల్పించి వారికి తీర్థప్రసాదాలు అందించడం నిత్య కృత్యం. మండలంలో ప్రసిద్ధ దేవాలయంగా పేరొందిన ఉండబండ వీరభద్ర స్వామి దేవాలయంలో ఆలయ పాలన కొరవబడిందని, ఇప్పటికైనా ఆలయ కార్యనిర్వాహణ అధికారి రోజువారి విధులకు హాజరయ్యేలా జిల్లా దేవదాయ శాఖ అధికారులు బాధ్యత వహిం చాలని భక్తాదులు కోరుతున్నారు.



**బాధ్యతలు తీసుకుంటున్న ఉండబండ దేవాలయం కార్యనిర్వాహణాధికారి (ఫైల్ ఫోటో)**

**వివరణ :** ఉండ బండ వీరభద్ర స్వామి దేవాలయ కార్యనిర్వహణాధికారి గైర్హాజరు పై జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ ను వివరణ కోరగా గైర్హాజరు విషయం నా దృష్టికి రాలేదని, విచారించి చర్యలు తీసుకుంటానని తెలిపారు.



పాల్తూరు ఉండబండ వీరభద్ర స్వామి దేవాలయం

# పేద ప్రజల ఆరోగ్యమే.. మా లక్ష్యం

### – శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ అభివృద్ధి సంఘం

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పేద ప్రజల ఆరోగ్యమే మా లక్ష్యము అని శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ అభివృద్ధి సంఘం గౌరవ అధ్యక్షులు, క్యాంపు చైర్మన్ దాసరి వెంకటేశులు (చిట్టి), బంధనాదం చిన్నికృష్ణ, వేల్పుల వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని తొగట వీధిలో గల శ్రీ శాంత కళ చౌడేశ్వరి దేవి ఆలయ ఆవరణములో 105వ ఉచిత వైద్య చికిత్స శిబిరమును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిబిరంలో దాతలుగా కీర్తిశేషులు వేల్పుల వెంకటమ్మ, కీర్తిశేషులు వేల్పుల బూసప్ప జ్ఞాపకార్థం వీరి కుమారుడు వేల్పుల వెంకటేశు అండ్ సన్స్ వారు వ్యవహరించడం పట్ల వారు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. ప్రతినెల ఈ కార్యక్రమాన్ని దాతల సహాయ సహకారాలను తోనే నిర్వహిస్తున్నామని ఒక నెలకు సరిపడు మందులను కూడా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా వైద్యులైన డాక్టర్ వివేక్ కుళ్లాయప్ప, డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ సుబ్రహ్మణ్యం–హైదరాబాద్, డాక్టర్ వినయ్ కుమార్ వారిచే రోగులకు వైద్య చికిత్సలను అందించడంతోపాటు ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను కూడా వివరించడం




జరిగిందని తెలిపారు. ఈ శిబిరంలో 285 మంది రోగులు పాల్గొని వైద్య చికిత్సలు పొందడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ప్రతినెల 200 రూపాయలు చొప్పున 500 మందికి పెన్షన్ పేద ప్రజలకు గత కొన్ని సంవత్సరాలుగా పెన్షన్ రూపంలో అందించడం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండి నాగరాజు, బండి ఆంజనేయులు, మేకల శివయ్య, మామిళ్ళ అశ్వత్థ నారాయణ, పెద్దకోట్ల విజయ్ ,పెద్ద కోట్ల భాస్కర్, బండి మని, పవన్ కుమార్, రోగులు పాల్గొన్నారు.

# పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్పి

అగళి మేజర్ న్యూస్: స్థానిక పోలీస్ స్టేషన్ ను పెనుగొండ డిఎస్పి వై. వెంకటేశ్వర్లు ఆదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్టేషన్లోని రికార్డులను పరిశీలించారు. రోడ్డు ప్రమాదాలకు కారణమైన వాహనాలను పరిశీలించారు. గతంలో కంటే ఈ ఏడాది జాతీయ రహదారిపై నాలుగు రోడ్డు ప్రమాదాలు మాత్రమే జరిగాయని ఇక్కడ పోలీసులు ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో రోడ్డు ప్రమాదాలు తగ్గాయన్నారు. పెండింగ్ కేసులు ఏవి లేవన్నారు. అనంతరం డిఎస్పీ మాట్లాడుతూ అగళి పోలీస్ స్టేషన్లో సిబ్బంది కొరత ఉందని 24 మంది సిబ్బందికి గాను ఆరుగురు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. మండలంలో క్రైమ్ రేటు తగ్గిందన్నారు. ఈ ప్రభుత్వంలో పోలీస్ స్టేషన్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకు రావడం జరుగుతుందన్నారు. సమస్యాత్మక గ్రామాలలో ను, అగళి బస్టాండ్ కూడలిలోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా చోరీలను అరికట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.త్వరలోనే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని రొళ్ళ మండలం, అమరా పురం మండలం పోలీస్ స్టేషన్లో ఖాళీగా ఉన్న ఎస్సై పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందన్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేసేటప్పుడు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని ఏ తల్లి కడుపుకోతతో ఇబ్బంది పడకూడదని ఆయన సూచించారు. గ్రామాలలో ఎక్కడైనా మట్కా,పేకాట, కర్ణాటక మద్యం




విక్రయాలు, ఆన్ లైన్ క్రికెట్ బెట్టింగులు, బెల్టు షాపులు, చోరీలు తదితర అసాంఘిక కార్యకలాపాలపై ఎవరైనా పాల్పడుతుంటే వెంటనే పోలీసులకు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని ఆయన కోరారు. అగళి మండలం కర్ణాటక సరిహద్దులో ఉన్నందున బార్డర్లో పెట్రోలింగ్ నిర్వహించాలని శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, సి ఐ. రాజ్ కుమార్, ఎస్సై వీరేష్, ఏ.ఎస్. ఐ. లు శ్రీరాములు, బషీర్ కానిస్టేబుల్ నాగరాజు, శివ, రాజన్న, హోంగార్డు ఈరన్న తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# సభ్యత్వాల్లో దేశంలోనే మొదటి స్థానం టిడిపిదే

### – మాజీ జెడ్పిటిసి మేకల రామాంజనేయులు

ధర్మవరం మేజర్ న్యూస్: దేశంలోనే అత్యధికంగా కార్యకర్తలు ఉన్న పార్టీ తెలుగుదేశం అని అందుకే సభ్యత్వంలో కూడా రికార్డ్ సృష్టిస్తుందని మాజీ జెడ్పిటిసి మేకల రామాంజనేయులు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని ఏలుకుంట్ల గ్రామంలో టీడీపీ సభ్యత్వ నమోదు అట్టహాసంగా సాగింది. గ్రామంలో అధికమంది సభ్యత్వాన్ని తీసుకోవడంలో ఉత్సాహం కనపరిచారు. సందర్భంగా మేకల రామాంజనేయులు మాట్లాడుతూ దేశంలోనే తెలుగుదేశం పార్టీకి మహోన్నతమైన స్థానం ఉందని ఆయన పేర్కొన్నారు. తెలుగుదేశం పట్ల మారుమూల గ్రామాల సైతం అభిమానులు భారీ ఎత్తున ఉన్నారన్నారు. సభ్యత్వాల కోసం ఏ గ్రామానికి వెళ్ళిన సాగరక ఆహ్వానం పలుకుతూ సభ్యత్వం తీసుకోవడంలో ఉత్సాహం చూపడం ఆనందదాయకం అన్నారు. పేదల కోసం బడుగు బలహీన వర్గాల కోసం పరితపించే పార్టీ తెలుగుదేశం ఒకటే అన్నారు. ఎంతో



జనాకర్షణ గల తెలుగుదేశం పార్టీలో తాము కొనసాగుతున్నడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామన్నారు. ఇంచార్జ్ రామాంజ నేయులు తిరువీధుల సుధాకర్ ఏటినాటి రమణ, గుత్తా సూరి, రామ్మోహన్, భాస్కర్ బట్ట అశ్వర్థనాయుడు పుల్లప్ప చాంద్బాషా, రాజా, క్రిష్టప్ప, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## నీలకంఠాపురం దేవస్థానంలో భక్తి శ్రద్ధలతో చండీ హోమం

మడకశిర మేజర్ న్యూస్:నీలకంఠాపురం దేవస్థానములలో చండీ హోమ పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు గణపతి హోమం దేవత మూర్తులకు అభిషేకం నిర్వహించారు.చండీ హోమం నిర్వహించడం శుభసూచకమని వేద పండితులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నీలకంఠాపురం దేవస్థానముల కమిటీ చైర్మన్ ఎన్



రఘువీరారెడ్డి వారి కుటుంబ సభ్యులు , గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఎంత ఖర్చైనా చేస్తుంది : పరిటాల సునీత

### – సీఎంఆర్ఎఫ్ ద్వారా కష్టాల్లో ఉన్న కుటుంబాల్ని ఆదుకుంటోంది
### – 15మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన పరిటాల సునీత

రామగిరి మేజర్ న్యూస్ : పేద ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఎంత ఖర్చు చేసేందుకైనా సిద్ధంగా ఉందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతు



న్న వారికి, ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొందిన బాధితులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం అందజేశారు. మొత్తం 15మందికి 11.10లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే సునీత చేతుల మీదుగా చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు ఆమెకు కృతజ్ఞతలు తెలియజేశారు. వైద్య ఖర్చులతో అప్పుల భారంలో ఉన్న తమను ఆదుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ పేదల ఆరోగ్యం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ఏ రోజు డబ్బు గురించి ఆలోచించలేదన్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొందిన వారికి ఆర్థికంగా ఆదుకుంటున్నట్టు తెలిపారు. సీఎంఆర్ఎఫ్ కింద వారికి ఆర్థిక సాయం చేస్తున్నారన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా ఇలాంటి విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తున్నారని సునీత అన్నారు. ఎవరైనా సరే అర్హత ఉండి.. చికిత్సలకు సంబంధించిన బిల్లులు సమగ్రంగా అందిస్తే.. కచ్చితంగా సాయం అందుతుందని సునీత భరోసా ఇచ్చారు...

## అహుడ చైర్మన్ టీసీ ప్రమాణ స్వీకారోత్సవాన్ని జయప్రదం చేయండి..

### – జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి ముప్పూరి కృష్ణ

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో సోమవారం ఉదయం అనంతపురం అహుడ కార్యాలయంలో అనంతపురం హిందూపురం డెవలప్మెంట్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ టీసీ వరుణ్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి ముప్పూరి కృష్ణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లా అభివృద్ధిలో అహుడా ఎంతో క్రియాశీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈ సంస్థను నడిపించడంలో టిసి వరుణ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్క్ చూపుతారనడంలో సందేహం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ముప్పూరి కృష్ణ కోరారు.



## వన మహోత్సవంలో అలరించిన విద్యార్థుల నృత్య ప్రదర్శన

గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల మండల పరిధిలోని ఎముకల గుట్టపల్లి మినీ తిమ్మమ్మ మర్రిమాను సమీపంలో ఆదివారం బలిజ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బలిజ వనభోజన మహోత్సవ కార్యక్రమంలో విద్యార్థుల నృత్య ప్రదర్శన సభికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. గుమ్మయ గారి పల్లి ఉదయ్ కిరణ్ పాఠశాలలు 8వ తరగతి చదువుతున్న వేద ప్రజ్ఞ, వివేకానంద పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న హాన్సిక, నృత్య ప్రదర్శనతో సబికు లను ఎంతగానో అలరించారు. హన్సిక అన్నమయ్య కీర్తన అదివో అల్లదివో అను పాటకు నృత్యం చేశారు. అదేవిధంగా వేద ప్రజ్ఞ శంభో శివ శంభో అను పాటకు నృత్యం చేసి సభికులను ఆకట్టుకున్నారు. పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకొని గోరంట్ల మండలం బలిజ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మండలంలోని బలిజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. చొండూ రువాండ్లపల్లి కి చెందిన భజన బృందం సభ్యులు చేసిన, భక్తి సంకీర్తనలకు సబికులను అబ్బురుపరిచాయి. నృత్యం చేసిన విద్యార్థులకు బలిజ సంఘం నాయకులు ఒక్కొక్క విద్యార్థినికి 5000 రూపాయలు నగదు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల కు వేణుగోపాల్ కిషోర్, చేతుల మీదుగా వేద ప్రజ్ఞాకు, బూడిదగడ్డ పల్లి కృష్ణా, సోము,చేతుల మీదుగా హన్సికా కు నగదు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బలిజ సంఘం నాయకులు, మండలంలోని బలిజ కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







## క్రీడలలో గెలుపోటములను సమానంగా తీసుకోవాలి

### - విన్నర్‌గా నిలిచిన డ్రాగన్ జట్టు

ధర్మవరం మేజర్ న్యూస్: క్రీడలలో గెలుపోటములను సమానంగా తీసుకోవాలని టీడీపీ నాయకులు, చేనేత ప్రముఖులు సంధారాఘవ పేర్కొన్నారు. చేనేత ప్రముఖులు, టీడీపీ నాయకులు సంధారాఘవ, ఆయన సోదరుడు సం దారవీంద్ర ఆర్థిక సహాయ సహకారాలతో నిర్వహించి ఫ్రెండ్లీ టోర్నీ ఆదివారం మ ఎగిసింది. ఫైనల్ మ్యాచ్లో డ్రాగన్జట్టు, గొట్లూరు జట్టు తలపడ్డాయి. ఇందులో ధర్మవరంకు చెందిన డ్రాగన్జట్టు విన్నర్గా. గొట్లూరు జట్టు రన్నర్గా నిలిచాయి ఎ. ఇందులో విన్నరాట్టుకు రూ.1లక్ష, రన్నర్ జట్టుకు రూ.50వేలు. సంధారాఘవ అందజేయగా మూడవ బహుమతి రూ.20వేలు మాంగళ్యశిల్క్ హౌస్ యజమాని జింకాపురుషోత్తం అందజేశారు. నాల్గవ బహుమతి కింద కూడా రూ.10వేలు అం దజేశారు. ఈ సందర్భంగా సంధారాఘవ మాట్లాడుతూ.. క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతోపాటు శారీరక ధృఢత్వాన్ని కల్గిస్తాయన్నారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరు ఏదో పనిలో క్షణం తీరిక లేకుండా ఉంటున్నారని ఈ క్రీడల వల్ల కాస్తా ప్రశాంతత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జింకాపురుషోత్తం, చందు, పూజారి జనార్దన్, శశాంక్, చౌడయ్య, కృష్ణమూర్తి, విశ్వనాథ్, ఫిరోజ్ లు పాల్గొన్నారు.

## నామకరణానికి హాజరైన వైసిపి ఇంచార్జ్ ఈరలకప్ప,జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్



**గుడిబండ మండలం న్యూస్:** మండలంలోని సీసీగిరి గ్రామంలో వైసిపి నాయకులు మరియు మాజీ డీలర్ కరేగౌడ సోదరుడి కుమారుడి నామకరణ మహోత్స వ కార్యక్రమానికి హాజరైన మడకశిర నియోజకవర్గం వైసిపి ఇన్చార్జ్ ఈరలకప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి జీబి,శివకుమార్,తో పాటు మండలపల్లి అశ్వత్, మాజీ డీలర్ నాగరాజు , వైసిపినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక



అమడగూరు, మేజర్ న్యూస్ :ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆదివారం స్థానిక చౌడేశ్వరి కళ్యాణ మండపంలో మండల వ్యాప్తంగా ఉన్న ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు ఎన్నుకున్నారు. మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా యనమల గంగులప్పను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా యనమల గంగులప్ప, ఉపాధ్యక్షులుగా దండు ఉత్తప్ప, పేట సురేష్, మండల ప్రధాన కార్యదర్శిగా మద్దె రవి, కార్యదర్శులుగా వేమనారాయణ, వెంకటరమణ, చంద్రశేఖర్, రిటైర్డ్ ఏఎస్ఐ జంపాల లక్ష్మీనారాయణ, గౌరవ అధ్యక్షులుగా ఈశ్వరయ్య, నరసింహులు, దొడ్డప్ప, మునిరాజ్, నరసింహులు, తిరుపాల్, చంద్ర, శివశంకర్, ఆంజనేయులను మండల ఎమ్మార్పీఎస్ నూత కమిటీ ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు మాట్లా డుతూ మండలంలో వెనుకబడిన తరగతులకు చెందిన ఎస్సీ ఎస్టీ సమస్యలపై పోరాడుతామని మండలంలో ఎమ్మార్పీఎస్ ను బలోపేతం చేసి గ్రామ గ్రామాన నూతన కమిటీలు వేస్తామన్నారు. గ్రామంలోని సమస్యలపై ఎప్పటి కప్పుడు తెలుసుకొని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

## అన్న వస్త్ర దానాలు చేసిన సత్యసాయి భక్తులు



పుట్టపర్తి మేజర్ న్యూస్: ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి పట్టణంలో శ్రీ సత్యసాయి భక్తులు ఓంకారం ఆధ్వర్యం లో దంపతులు మాల రవి శంకర్ లు అన్న వస్త్రధానాలు నిర్వహించారు. శ్రీ సత్య సాయి బాబా జయంతి వేడుకల అనంతరం ఆదివారం పుట్టపర్తిలో మాల రవిశంకర్ దంపతులు సత్యసాయి భక్త బృందంతో కలిసి భజనలు నిర్వహిం చారు. దాదాపు 200 మంది స్త్రీలు పురుషులు సత్యసాయి భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. 100 సంవత్సరాలు వయసు కల వృద్ధురాలు ఓంకారం మంచానికే పరిమితమైనప్పటికీ, భజన ప్రాంగణంలో ఉండి శ్రీ సత్యసాయి గీతాలు వింటూ, వచ్చిన భక్తులను పలకరించారు. ఓంకారం జన్మదినాన్ని పురస్కరించుకొని కుమారుడు రవిశంకర్ ఆధ్వర్యంలో భజనలు నిర్వహించి దాదాపు 200 మందికి అన్న వస్త్ర దానాలు చేశారు. కార్యక్రమంలో పట్టణానికి చెందిన ఆటో అసోసియేషన్ అధ్యక్షుడు మల్లికార్జున తోపాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

కదిరి, మేజర్ న్యూస్: పట్టణంలోని ఎన్జీవో హోం నందు ఆదివారం రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు డాక్టర్ ఎస్. ఇర్ఫాన్ కౌసర్, షేక్ మహమ్మద్ యాసిన్ ను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి కంటి కొక్కంటి కొక్కంటి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. సుభానుల్లా అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వై.వి. సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు గౌస్ ఖాన్, రెడ్డిపల్లి ప్రధానోపాధ్యాయులు జంషీద్, మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరప్రసాద్ రాజు, జిల్లా ఏ ఎం ఓ అబ్దుల్ మాలిక్, సీనియర్ ఉపాధ్యాయులు ముంతాజ్, అయుబ్ భాష హాజరయ్యారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ మాట్లాడుతూ కదిరి ప్రాంతానికి చెందిన ఇద్దరు ఉపాధ్యాయులకు ఈ సంవత్సరం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్ చేత అవార్డు రావడం గర్వించదగ్గ విషయమని డాక్టర్ ఇర్ఫాన్ కౌసర్ ఉర్దూ భాషకు చేసిన సేవలకు గుర్తింపుగా ఆయనకు ఉర్దూ అకాడమీ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు తో పాటు ఉర్దూ రచనలకు డాక్టరేట్ ని కూడా ప్రదానం చేయడం



గర్వించదగ్గ విషయం అన్నారు. షేక్ మహమ్మద్ యాసిన్ హిందీ విద్యార్థుల కోసం రాష్ట్రవ్యాప్తంగా రచయితగా, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ తయారు చేసి హిందీ ఉపాధ్యాయ లోకానికి తన వంతు సహకారాన్ని అందిస్తున్నారని వక్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి చెన్నూరు తాహెర్ వలి, యూటీఎఫ్ జిల్లా నాయకుడు ఆజాం భాష, యుటిఎఫ్ మండల నాయకులు రవి వర్ధన్ రెడ్డి నజీర్, ఖాజా, ఇర్ఫాన్ , ఖాజ పీర్, లక్ష్మీనారాయణ, హనీఫ్, షబ్బీర్, హరిప్రసాద్ రెడ్డి, సురేష్, మహమ్మద్ అలీ, మహబూబ్ బాషా, ఇర్షాద్, సమీవుల్లా, రియాజ్, అజ్మత్ వివిధ మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓటర్ నమోదు కార్యక్రమాలను పరిశీలించిన ప్రత్యేక అధికారి



అనంతపురము మేజర్ న్యూస్: ఓటర్ నమోదు -2025 ప్రత్యేక కార్యక్రమాలను సీఈఓ కార్యాలయం ప్రత్యేక అధికారి జి.వెంకటేశ్వర్లు ఆదివారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో పరిశీలన చేశారు. అనంతపురం అర్బన్, గుంతకల్లు, గుత్తి, పామిడి మండలాలలో ప్రత్యేక క్యాంపెయిన్ ను సీఈఓ కార్యాలయం ప్రత్యేక అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా మండలాలలో పలు పోలింగ్ బూత్ లను ఆయన పరిశీలించి పలు ఆదేశాలు ఇచ్చారు.

## పెండింగ్‌లో ఉన్న మెస్ చార్జీలు విడుదల చేయాలి



కదిరి టౌన్, మేజర్ న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు సంబంధించిన మిస్ చార్జీలు 6 నెలల నుంచి పెండింగ్లో ఉన్నాయని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని జీవి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాంప్రసాద్ నాయక్ డిమాండ్ చేశారు. వసతి గృహాల్లో పేద విద్యార్థులు చదువుకుంటున్నారని ఆరు నెలలుగా మిస్ ఛార్జీలు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి స్పందించి విద్యార్థుల మెస్ చార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలు మంజూరు చేయాలని కోరారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ అనంత చారి తెలిపారు. కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. హాజరు కాని వారిపై జిల్లాస్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామని తీసుకుంటారని పేర్కొన్నారు.

## ఎట్టకేలకు తాత్కాలిక రోడ్డుకు మరమ్మతు



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** కదిరి -రాయచోటి రోడ్డు నిర్మాణ పనులు జరుగుతుండగా మండలం లోని ధనియాలు చెరువు గ్రామ సమీపంలో కల్వర్టు నిర్మాణం చేపట్టి, నిర్మాణం జరుగుతున్న ప్రాంతం వద్ద తాత్కాలిక రోడ్డును ఏర్పాటు చేశారు. అయితే ఇటీవల కురిసిన వర్షాలకు తాత్కాలిక రోడ్డు లో గుంతలు ఏర్పడి బస్సులు, లారీలు, ఇతర వాహనాలు బురద గుంతలు కూరుకుపోతున్నాయి. అక్కడ ప్రయాణం సాగించాలంటే వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రతిరోజు లారీ, బస్సు ఏదో ఒక వాహనం బురద గుంతలో ఇరుక్కు పోవడం ట్రాఫిక్ సమస్య నెలకొనడం పరిపాటిగా మారింది. ఆదివారం సూర్య దినపత్రిక లో ప్రచురించిన కథనానికి ఆర్ అండ్ బి అధికారులు స్పందించారు. తాత్కాలిక రోడ్డులో కల్వర్టు నిర్మించి మట్టిని తోలి రోడ్డును ప్రయాణికులకు అనుకూలంగా ఉండేలా తీర్చిదిద్దడం జరిగింది. దీంతో సమస్య తీరింది... రోడ్డు వేసే వరకు ఇబ్బందులు ఉండవు అంటూ పలువురు ప్రయాణికులు చర్చించుకోవడం జరిగింది.

## రోడ్డు ప్రమాదం దిగ్భ్రాంతికరం...

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలంలో రోడ్డు ప్రమాదం దిగ్భ్రాంతి కరమని టిడిపి నేతలు దండు శ్రీనివాసులు,ఆకుల బాబు పేర్కొన్నారు. ప్రమాద బాధితుల స్వగ్రామం పుట్లూరు మండలం వెల్లుట్ల గ్రామంలో మృతుల అంత్యక్రియలలో వారు పాల్గొన్నారు. గార్లదిన్నె మండలం తలగాసిపల్లి సమీపంలోని జాతీయ రహదారిపై బస్సు - ఆటో ఢీకొన్న ప్రమాద ఘటనలో కూలీలు మృతి చెందడం బాధకరమని తెలియజేశారు.మృతుల కుటుంబాలకు దండు శ్రీనివాసులు 40వేలు,ఆకుల బాబు 40వేలు మొత్తం 80వేలు మృతుల కుటుంబాలకు అందించడం జరిగింది.మృతి చెందిన ఓక్కో కుటుంబానికి 5వేలు అందించినట్లు తెలియజేశారు. మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గార్లదిన్నె మండలం టీడీపీ నాయకులు చల్లా నాగరాజు,ఎమ్మార్పీఎస్ నాయకులు చిన్న ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ కుళ్లాయప్ప, శింగనమల బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి , పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదం దిగ్భ్రాంతికరం..

**- మృతుల కుటుంబాలకు పరిహారం అందజేస్తాం - ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు ఉచిత వైద్యం అందిస్తాం**

**- రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :**రోడ్డు ప్రమాదం దిగ్భ్రాంతికరమని రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం , వైద్య విద్య శాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని కిమ్స్ సవేరా ఆస్పత్రిలో ఆదివారం గార్లదిన్నె మండలం తలగాసిపల్లి సమీపంలోని జాతీయ రహదారిపై బస్సు - ఆటో ఢీకొన్న ప్రమాద ఘటనలో గాయపడి చికిత్స పొందుతున్న బాధితుల ను, వారి కుటుంబ సభ్యులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ తో కలిసి మంత్రి సత్యకుమార్ యాదవ్ పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గార్లదిన్నె మండలం తలగాసిపల్లి సమీపంలోని జాతీయ రహదారిపై శనివారం జరిగిన బస్సు - ఆటో ఢీకొన్న ప్రమాదంలో 8 మంచి చనిపోవడం దిగ్భ్రాంతికరం అన్నారు. బాధిత కుటుంబాలన్నీ పుట్లూరు మండలం ఎల్లుట్లపల్లి గ్రామానికి చెందిన వారని, అందరూ ఒకే సామాజిక వర్గానికి సంబంధించిన వారన్నారు. ఎవరి నిర్లక్ష్యమైన ప్రమాదంలో 8 మంది మృతి చెందారని, ఇది చాలా విషాదకరమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాదం విషయం



తెలిసిన వెంటనే స్పందించి మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయల చొప్పున పరిహారం ప్రకటించడం జరిగిందని, అదే సమయంలో జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి క్షతగాత్రులను సవేరా ఆసుపత్రికి తరలించి వారికి మెరుగైన వైద్య సేవలు అందించేలా ప్రయత్నం చేశారని, దాని కారణంగా ఇతర ప్రాణాలు కాపాడబడ్డాయన్నారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు ప్రభుత్వం తరఫున ఉచిత వైద్యం అందించాలని నిర్ణయించిందని, అదే సమయంలో మృతుల కుటుంబాల్లో రెండు కుటుంబాలు తల్లీ, తండ్రి ఇద్దరూ చనిపోయారని, వారి కుటుంబాలపై ఆధారపడిన పిల్లలకి, వారి చదువులు కొనసాగించడానికి, తర్వాత వారికి ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. ఇటువంటి ప్రమాదాలు నిత్యం జరుగుతున్నాయని, నిర్లక్ష్యం ఎవరిదైనా పేదల ప్రాణాలు పోతున్నాయని, ఈ విషయమై ఆలోచించాల్సిన అవసరం ఉందని, ప్రమాదం విషయమై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ఆటోల కెపాసిటీ 4, 5 ఉంటే.. నిన్న జరిగిన ప్రమాదంలో 13 మంది ఉన్నారని, స్టేట్ హోల్డర్స్ తో మాట్లాడిన తర్వాత దీనిపై ఎన్ఫోర్స్మెంట్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు కూడా ఒకసారి ఆలోచించాలని, ఆటోలలో ఎక్కువ మంది ఒకేసారి ప్రయాణించకుండా ప్రజల్లో చైతన్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రమాదంలో మృతి చెందిన, క్షతగాత్రులకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందన్నారు. గాయపడిన వారికి ఉచిత వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా.ఈబీ.దేవి, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ కిరణ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, గుడిబండ,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల, పెనుకొండ ఇన్ చార్జ్,
పెనుకొండ టౌన్, పెనుకొండ రూరల్,
చెన్నేకొత్తపల్లి,

# పురాతన పుణ్యక్షేత్రాలు సందర్శించిన జిల్లా జడ్జి

**- శివ సాయి మందిరంలో జిల్లా జడ్జి ప్రత్యేక పూజలు**

**తాడిపత్రి మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా న్యాయమూర్తి జస్టిస్ ఎం. శ్రీనివాసులు కుటుంబ సమేతంగా శనివారం తాడిపత్రి పట్టణంలో ప్రసిద్ధ గాంచిన బుగ్గ రామలింగేశ్వర స్వామి, చింతల వెంకటరమణ స్వామి, పుణ్యక్షేత్రాలను సందర్శించారు. మొదటగా దక్షిణ కాశీగా పిలువబడే బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ ప్రధాన అర్చకులు శంకరయ్య శర్మ,నందు, గిరి స్వాములు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శివపార్వతులకు ప్రత్యేక పూజలు నిర్వహించి వేదమంత్రాలతో ఆశీర్వదించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.అలాగే చింతల వెంకటరమణ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు, దేవదాయ సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి శేషవస్త్రాలను అందించి ఆశీర్వ దించారు. ఆలయ విశిష్టత, శిల్పకళ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే గాయత్రి మాత అమ్మవారిని దర్శించు



కున్నారు. అనంతరం సంజీవ్ నగర్ 5వ రోడ్లో వెలసిన శివ సాయి బాబా మందిరం సందర్శించారు. అర్చకులు,దేవాలయ సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. బాబాకు ప్రత్యేక పూజలు జరిపి వేదమంత్రాలతో ఆశీర్వదిం చారు. అనంతరం ఆలయ సిబ్బంది భారతదేశంలోనే ప్రత్యేకమైన శివ సాయి బాబా ఆలయ ప్రత్యేకతను జడ్జికి తెలియజేశారు. దేశంలో ఎక్కడలేని విధంగా తొమ్మిదిన్నర అడుగుల బాబా పాలరాతి విగ్రహం ప్రతిష్టను స్థాపనను తెలియజేశారు. ఒకటిన్నర ఎకరాల్లో అహల్లాదకరమైన వాతావరణంలో సెంట్రల్ ఏసీ తో ఏర్పాటు చేసిన దేవాలయ నిర్మాణాన్ని వివరించారు. కార్యక్రమంలో తాడిపత్రి బార్ అసోసియేషన్ సభ్యులు హనీఫ్ భాష, శివరామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు శివుని విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

**- భూమి పూజలో పాల్గొనున్న మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి**



తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలోని అనంతపురం రోడ్డు లోని ఫ్లై ఓవర్ మరియు ఔటర్ రింగ్ రోడ్డు కలిసే సర్కిల్ వద్ద20 లక్షల రూపాయల వ్యయంతో 20 అడుగులు గల శివుడి విగ్రహ ఏర్పాటుకు నేడు సోమవారం ఉదయం 10 గంటలకు భూమి పూజ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు కార్యాలయ వర్గాలు వెల్లడించాయి . ఈ కార్యక్రమానికి గౌరవ మునిసిపల్ ఛైర్మన్ శ్రీ జెసి ప్రభాకర్ రెడ్డి హాజరుకానున్నారు. కావున వైస్ ఛైర్మన్ మరియు కౌన్సిల్ సభ్యులు , కొ ఆప్షన్ సభ్యులు ,జేసీ అభిమానులు,కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు ఎమ్మెస్ సానుభూతి

మడకశిర మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం తలగాసపల్లి క్రాస్ వద్ద ఆర్టీసీ బస్సు వ్యవసాయ కూలీలతో వెళ్తున్న ఆటోను ఢీకొన్న ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మడకశిర నియోజకవర్గ శాసనసభ్యులుఎమ్మెస్ రాజు మరియు ప్రమాదంలో గాయపడిన బాధితులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని వైద్యులకు సూచించిన ఎమ్మెస్ రాజు.అనంతరం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రోడ్డు ప్రమాద ఘటనకు సంబంధించిన విషయాలు



తెలుసుకుని మృతుల కుటుంబాలకు ప్రభుత్వం నుండి వెంటనే ఐదు లక్షల రూపాయల పరిహారం ప్రకటించారు.మిగిలిన క్షతగాత్రులకు సరైన వైద్యం అందించాలని జిల్లా అధికారులను ఆదేశించారని ఎమ్మెస్ రాజు పేర్కొన్నారు.

## ప్రవేట్ కళాశాలలు విద్యార్థులకు హాల్ టిక్కెట్లు ఇవ్వకుండా వేధిస్తే కఠిన చర్యలు

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**



అనంతపురం మేజర్ న్యూస్: ఫీజు రీయింబర్స్మెంట్ సమస్యల కారణంగా ఏ విద్యార్థికి హాల్ టిక్కెట్లు నిరాకరించడం, తరగతులకు లేదా ప్రాక్టికల్ పరీక్షలకు హాజరుకాకుండా నిరోధించడం చేయరాదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో ఏ డిగ్రీ, ఇంటర్మీడియట్ కళాశాలలలో అయినా విద్యార్థులకు హాల్ టిక్కెట్లు నిరాకరించడం, తరగతులకు లేదా ప్రాక్టికల్ పరీక్షలకు హాజరుకాకుండా నిరోధిస్తే సంబంధిత కళాశాలలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల ఫీజు చెల్లించకపోవడం వల్ల కొంతమంది డిగ్రీ, ఇంటర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ విద్యార్థులకు సర్టిఫికెట్లను ఇవ్వకపోవడం, వారిని పరీక్షలను రాయనీకపోవడం జరుగుతోందని తమ దృష్టికి వచ్చిందన్నారు. ఎవరైనా కళాశాలల ప్రిన్సిపాల్స్ విద్యార్థుల సర్టిఫికెట్లను హోల్డ్ చేయడం చేస్తే సంబంధిత కళాశాలను బ్లాక్ లిస్టులో పెట్టడం, వారిపై జరిగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఫీజును కళాశాలల అకౌంట్లలోకి జమ చేయడం జరుగుతుందని జీవో ఇవ్వడం జరిగిందని, కళాశాలకు రావాల్సిన బకాయిలు ప్రభుత్వం చెల్లించడం జరుగుతుందన్నారు. ఏ కళాశాలలోనూ విద్యార్థులను ఎటువంటి ఇబ్బందులు పెట్టరాదని సూచించారు.

## జార్ఖండ్‌లో కాంగ్రెస్ పార్టీ విజయం హర్షణీయం

### వయునాడ్‌లో ప్రియాంక గాంధీ ఎంపీగా ఘన విజయం చారిత్రాత్మకం - డిసిసి అధ్యక్షులు ఇనయతుల్లా



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** ఇటీవల జార్ఖండ్ లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం పట్ల హర్షిస్తున్నామని, అదే విదంగా కేరళ రాష్ట్రంలో వయునాడ్ పార్లమెంట్ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీ భారీ మెజారిటీ సాధించడం చారిత్రాత్మక విజయంగా అభివర్ణస్తున్నామని డిసిసి అధ్యక్షులు యం యచ్ ఇనయతుల్లా పేర్కొన్నారు. ఆదివారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ మాట్లాడారు. కేరళ రాష్ట్రంలోని వాయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికల్లో భారీ మెజారిటీతో లోకసభ అభ్యర్థిగా ప్రియాంక గాంధీ గెలుపొందారని అన్నారు. జార్ఖండ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, జే ఎంఎం కూటమి ఘన విజయం సాధించిందని హర్షం వ్యక్తం చేశారు. బడుగు బలహీనర్గాల ఆశాజ్యోతులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలే అని అన్నారు. అదే విధంగా మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ వారసత్వం అయిన రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ సంయుక్తంగా రాబోవు కాలంలో భారత దేశాన్ని సుపరిపాలన అందిస్తారని భారత ప్రజలు ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఈ దేశానికి భవిష్యత్తులో దిశా నిర్దేశనం చూపే నాయకులుగా ఎదుగుతున్నారని కొనియాడారు. అంతే కాకుండా ఉక్కు మహిళ ఇందిరాగాంధీ భారత దేశం పరిపాలన ఏ విధంగా అందించారో అంతకన్నా మెరుగైన పాలన సాగిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# చెరువులకు నీళ్లు ఇచ్చిన చరిత్ర చంద్రబాబుదే

### 2047 కల్లా పేదరికం లేని ఆర్థిక ఆంధ్రప్రదేశ్ గా మార్చాలన్నదే చంద్రబాబు ధ్యేయం .

**బుక్కపట్నం ఆయకట్టుకు సాగునీరు విడుదల చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**



బుక్కపట్నం మేజర్ న్యూస్ : చెరువులకు నీళ్లు ఇచ్చిన చరిత్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే సాధ్యమైందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. బుక్కపట్నం చెరువు కింద ఉన్న ఆయకట్టు భూములకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆదివారం నీటిని విడుదల చేశారు. ముందుగా బుక్కపట్నం చెరువు లో ఉన్న గంగ కు రైతులతో కలిసి ఎమ్మెల్యే ప్రత్యేక పూజ చేసి తూము గేట్లు ఎత్తి ఆయకట్టుకు నీటిని విడుదల చేసిన అనంతరం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ఒకసారి గత చరిత్రను పరిశీలిస్తే ఈ ప్రాంత చెరువులకు నీళ్లు ఇచ్చిన ఘనత ఒక తెలుగుదేశం ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందనన్నారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను గత ప్రభుత్వం నిర్వీర్యం చేస్తే ,టిడిపి అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ బడ్జెట్ లో సుమారు 16 వేల కోట్లపైగా సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి వీటికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2047 విజన్ లక్ష్యంతో పేదరికం లేని ఆర్థిక ఆంధ్రప్రదేశ్ గా మార్చాలనే లక్ష్యంతో పాలన కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు ఈ రాష్ట్రానికి పూర్వం అన్నపూర్ణ ఆంధ్ర ప్రదేశ్ గా పేరు ఉండేదని దాన్ని తిరిగి కొనసాగిస్తూ స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలనే ఆలోచనతో ఈ ప్రభుత్వం ముందుకు పోతొందన్నారు. అదేవిధంగా అనంతపురం సత్యసాయి ఉమ్మడి జిల్లాలను హార్టికల్చర్ ,అగ్రికల్చర్ హబ్ గా మార్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాదిస్తోందన్నారు. వీటితోపాటు పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలనే ఉదేశ్యంతో బుక్కపట్నం చెరువులో బోటింగ్ ను ఈ మధ్యనే ప్రారంభించినట్లు ఎమ్మెల్యే తెలిపారు .ఈ ప్రాంతంలో రెస్టారెంట్లు ,ప్రత్యేక హొటల్స్ ఏర్పాటుకు కొన్ని కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయని తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక దృష్టి సాధించినట్లు తెలిపారు. దీనివల్ల రాష్ట్రానికి ఈ ప్రాంతానికి ఆదాయం పాటు అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.

## బుక్కపట్నం చెరువు మధ్యలో సత్త సాయి విగ్రహం ఏర్పాటుకు కృషి

**మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.**

బుక్కుపట్నం చెరువును ఎల్లప్పుడూ పూర్తిగా నీటితో నింపి మధ్యలో సత్యసాయి బాబా విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తిని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దామని తెలిపారు ముఖ్యంగా బుక్కపట్నం చెరువు ఉమ్మడి అనంతపురం జిల్లాలో అతిపెద్ద చెరువు అన్నారు ఈ చెరువు నీటి సామర్థ్యం 0.05 టీఎంసీలు ఉంటుందని ఈ చెరువు ఆయకట్టు కింద సుమారు పదివేల ఎకరాలు సాగు అవుతుందని వెల్లడించారు. ఎంతో కరువు ఉన్న సమయంలో కూడా మూడుసార్లు ఈ చెరువును కృష్ణాజిల్లాలతో నింపిన చరిత్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో టిడిపి తోనే సాధ్యమైందని తెలిపారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం చెరువులకు నీళ్లు ఇవ్వలేదు కానీ టిడిపి ప్రభుత్వంలో వేసిన శిలాఫలకాలను మాత్రం ధ్వంసం చేసిందని వారు చేసిన ఘనకార్యము ఇంత తప్పితే చేసిన అభివృద్ధి శూన్యం.చుక్క నీరు చెరువులకు ఇచ్చింది ఏ మాత్రం లేదని వైసిపి నేతలపై మండిపడ్డారు. బుక్కపట్నం చెరువును అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చెరువు కట్టను పటిష్టం చేసి కంప చెట్లను తొలగిస్తామన్నారు అదేవిధంగా చెరువు మధ్యలో బాబా విగ్రహం ఏర్పాటు చేసి మరో హుస్సేన్ సాగర్ల పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు,బుక్కపట్నం ,కొత్త చెరువు,పుట్టపర్తి మండలాల అయకట్టు రైతులు ,స్థానిక ప్రజాప్రతినిధులు, స్థానిక కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## హైందవ శంఖారావం కరపత్రాలు విడుదల

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం మోడల్ కాలనీ లో వెలసిన శ్రీ వ్యాసరాయ ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయం నందు, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో చలో విజయవాడ కార్యక్రమం జనవరి 5న జరుగు అయిన కార్యక్రమం సందర్భంగా కరపత్రాలు విడుదల చేశారు. హిందూ దేవాలయాల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఊరువాడ హిందుత్వం కోసం హిందువుల ఐక్యత కోసం చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రమేష్ రెడ్డి,నారాయణ, ఆచారి, చంద్రశేఖర్, మల్లికార్జున్, రవితేజ రెడ్డి, డాల్లేశ్వర్, శివప్ప, అశ్వర్థ, హరి, సూర్యనారాయణ, శివ, గణేష్, గంగాధర్, హనుమంతు, వినయ్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర బడ్జెట్లో చేనేతకు రూ.1000కోట్లు కేటాయించాలి : సిపిఐ

**యాడికి, మేజర్ న్యూస్ :**

ప్రైవేటు భవనం నందు ఆదివారం సిపిఐ నాయ కులు విలేకరుల సమావేశం నిర్వహించి రాష్ట్ర బడ్జెట్లో చేనేతకు రూ.1000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు నీలూరు లక్ష్మయ్య, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరాముడు యాదవ్, సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ పాలకులు చేనేత కార్మికులను ఆదుకోవాలని రాష్ట్ర బడ్జెట్లో నేతనలకు రూ.1000కోట్లు కేటాయించి చేనేత పరిశ్రమకు చేయూత నివ్వాలని కోరారు. చేనేత హ్యాండ్లూమ్ పార్కులు ఏర్పాటు చేయాలని, చేనేత ఉత్పత్తులను ప్రభుత్వం కొనుగోలు చేసి ఉపాధి చూపించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలన్నారు. ప్రభుత్వం వెంటనే చేనేతలకు 24వేల రూపాయలు సాయం కింద ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. చేనేత కార్మికులకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ప్రభుత్వం అమలు చేయాలన్నారు. నేతన్నలకు మూడు సెంట్లు స్థలాన్ని ఇచ్చి ఇండ్లు, షెడ్లు, వర్కింగ్ క్యాపిటల్ ద్వారా పేద చేనేత కార్మికులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఓబిరెడ్డి, రైతు సంఘం సీనియర్ నాయకులు శ్రీరాములు, సిపిఐ పట్టణ కార్యదర్శి కుళ్లాయి రెడ్డి పాల్గొన్నారు.

## ఏపీయూడబ్ల్యూజే నియోజకవర్గం అధ్యక్షులుగా ఎన్‌జి నాగేంద్ర




**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురంలో స్థానిక ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన ఏపీడబ్ల్యూజేయు నియోజకవర్గం కార్యక్రమానికి స్థానిక ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామాంజనేయులు, గౌరవాధ్యక్షులు ఎల్ రాంప్రసాద్, జె ప్రకాష్, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు సి. పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి డీ.బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, జర్నలిస్టులు పిల్లలకి ఉచిత విద్య, ముఖ్యంగా ఎన్నో ఏళ్లుగా ఇంటి స్థలాల కోసం పోరాడుతున్నారని వీటన్నిటిపై యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ లకు అన్ని విధాల న్యాయం జరిగే విధంగా పోరాడుతామని అన్నారు. అలాగే నియోజకవర్గ నూతన కమిటీ, పట్టణ మరియు లేపాక్షి చిలమత్తూరు, మండలాల కమిటీలను ఏర్పాటు చేశారు. హిందూపురం నియోజకవర్గం కమిటీ గౌరవాధ్యక్షులు వార్త జె ప్రకాష్, సుబ్బరాయుడు, గౌరవ సలహాదారులు ఎల్ రాంప్రసాద్, సుధాకర్, నియోజకవర్గ అధ్యక్షులుగా ఎన్ జి నాగేంద్ర, ప్రధానకార్యదర్శిగా రాజగోపాల్, ఉపాధ్యక్షులుగా జబీవుల్లా, ఉపాధ్యక్షులుగా విశ్వనాథ్, ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. అలాగే టౌన్ కమిటీ, అధ్యక్షులుగా ప్రదీప్, ప్రధాన కార్యదర్శిగా జగదీష్, ఉపాధ్యక్షులుగా గిరీష్ బాబు. ఉపాధ్యక్షులుగా దాసప్ప, గౌరవఅధ్యక్షులుగా ఎ నాగరాజు, గౌరవ సలహాదారులు ప్రశాంత్ గా నియమితులయ్యారు. అలాగే లేపాక్షి, చిలమత్తూరు మండలాల కమిటీలను ఏర్పాటు చేశారు. నూతనంగా నియమితులైన ఏపీడబ్ల్యూజేయు నియోజకవర్గ కమిటీ కి, అలాగే పట్టణ, లేపాక్షి, చిలమత్తూరు, కమిటీ వారికి ఘనంగా పలువురు పాత్రికేయులు బొకేలు పూలమాల దుశ్శాలవాలు తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం నియోజకవర్గం పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయం ముట్టడి విజయవంతం చేయండి

**పుట్టపర్తి రూరల్, మేజర్ న్యూస్ :** నవంబర్ 26న శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని,సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ ఎస్ వెంకటేష్ పిలుపునిచ్చారు. ఆదివారం సిఐటియు కార్యాలయం లో కరపత్రలు విడుదల చేశారు .భారత రాజ్యాంగం దేశ ప్రజలందరికీ కుల, మత, ప్రాంతీయ ఆర్థిక స్థోమతులతో నిమిత్తం లేకుండా స్వాతంత్ర్య ఫలాలు అందాలని, యావన్మంది ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, దేశ సహజ వనరులు, సంపద ప్రజలందరికీ ఉపయోగపడాలని ఆకాంక్షించింది.ప్రాథమిక హక్కులకు హామీ ఇస్తూ ప్రజలందరికీ మేలు చేకూర్చేందుకు ప్రభుత్వాలకు ఆదేశిక సూత్రాలను పేర్కొంది. దశాబ్దాల పాటు సంయుక్త శక్తితో కార్మిక లోకం సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మిక వ్యతిరేక కార్పొరేటర్ అనుకూలంగా తెచ్చిన నాలుగు లేబర్ కోర్టులను వెంటనే ఉపసంహరించుకోవాలని కార్మికులకు కనీస వేతనం 26,000గా నిర్ణయించి అమలు చేయాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ డైలీ కాంటీన్ నెట్ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పని దినాలు 200 ఇవ్వాలని, రైతులకు 2013 భూసేకరణ చట్టం అమలు చేయాలని నిర్బంధ భూసేకరణ చట్టం వెంటనే విరమించుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సూత్రాలకు భిన్నంగా ప్రాథమిక హక్కులకు, పౌరుల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు, ఫెడరల్ స్ఫూర్తికి, లౌకికతత్వానికి హాని కలిగించడం బాధాకరమన్నారు. క్రోనీ క్యాపిటలిజాన్ని పెంచి, పోషిస్తూ అత్యధిక ప్రజానీకానికి వ్యవసాయం



జీవనాధారం. వ్యవసాయదారులు కార్మికుల ప్రయోజనాలకు భంగం కలిగిస్తూ ఉందన్నారు. ధీర్ఘకాలంగా సంయుక్త కిసాన్ మోర్చా మరియు కేంద్ర కార్మిక సంఘాల ఐక్య వేదిక కేంద్ర ప్రభుత్వం ముందు ఉంచిన డిమాండ్లలో ఏ ఒక్క దానిని ఆమోదించలేదన్నారు. ఈ నేపథ్యంలో అత్యంత పవిత్రమైన “నవంబరు 26 రాజ్యాంగ దినోత్సవం” రోజున దేశవ్యాప్తంగా 500 జిల్లాలలో భారీ ఎత్తున రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పట్టణ పేదలు, కార్మికులు, మహిళలు, ప్రజా సంఘాలు యావన్మంది సమీకృతమై అత్యంత న్యాయమైన మన డిమాండ్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సానుకూలంగా పరిష్కరించే విధంగా భవిష్యత్ కాలంలో మరింత తీవ్రంగా ప్రజా ఉద్యమాలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివెల్ నరసింహులు సిఐటియు ప్రాంతీయ నాయకులు బ్యాళ్ళ అంజి, ముత్యాలు, శ్రావణి, నాగమణి, పవన్, కప్పల బండ రమేష్, మోహన్ పాల్గొన్నారు.

# ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

## – సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అఖిల భారత యువజన సమాఖ్య ( ఏఐవైఎఫ్) 22వ రాష్ట్ర మహాసభలు శ్రీకాకుళం జిల్లా లో 2024 ఫిబ్రవరి 6,7,8,9 తేదీల్లో జరగనున్నాయని, ఈ మహాసభలకు యువత పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్ పిలుపునిచ్చారు.అదివారం నీలం రాజశేఖరరెడ్డి భవనంలో ఏఐవైఎఫ్ జ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ అధ్యక్షతన ముఖ్య నాయకులు సమావేశంలో రాష్ట్ర మహాసభల కరపత్రాలు సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మాజీ జిల్లా నాయకులు సీపీఐ జిల్లా కార్యదర్శి సీ.జాఫర్ మాట్లాడుతూ... వెనుకబడిన జిల్లాల నిరుద్యోగులకు ఏ ప్రభుత్వం వచ్చిన తీవ్ర అన్యాయం జరుగుతుందని చదువుకున్న విద్యార్థులకు సరైన ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు లేక జిల్లాల నుండి వలసలు పోతున్నారన్నారు. నిరుద్యోగ యువత పక్క రాష్ట్రాలు వలసలకు పోయి చాలీచాలని జీతాలతో ఒక పూట తింటూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దేశంలో పాలకవర్గ విధానాల వల్ల నిరుద్యోగ సమస్య పెరిగిందని. రాష్ట్రంలో మంచినీళ్లు కొరత ఉందేమో గాని మందు కొరత లేదని.యువత గంజాయి డ్రగ్స్ వాడకంలో తమ జీవితాలు నాశనం చేసుకుంటున్నారని.డ్రగ్స్ గంజాయి నియంత్రణలో ప్రభుత్వాలు పూర్తి వైఫల్యం చెందారని. యువతను సన్మార్గంలో నడిచే విధంగా అఖిలభారత యువజన సమాఖ్య రాబోయే రోజుల్లో పని చేయాలని కోరారు యువతకు ఉపాధి కల్పనలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్ మాట్లాడుతూ... యువతకు ఉపాధి దొరకకపోవడంతో దేశంలో ప్రతి



రోజు 40 నుంచి 45మంది వరకు నిరుద్యోగులు స్వయం ఉపాధి కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని నేషనల్ క్రైమ్ బ్యూరో లెక్కలు చెబుతున్నాయి అని తెలిపారు. విద్య ,వైద్యం, ఉపాధి ,భారత రాజ్యాంగ ప్రాథమిక హక్కులు గా గుర్తించినా విద్య ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని వ్యాపారంగా మారిందని వైద్యం అందరికీ అందడంలేదని చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు దొరకడం లేదని ఆరోపించారు. 22వ రాష్ట్ర మహాసభల సందర్భంగా సమగ్ర యువజన విధానం, భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ ,నూతన పరిశ్రమలలో యువతకు ఉపాధి, ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి చేయాలని కోరారు. రాష్ట్రంలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలనీ, ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని నిరుద్యోగ భృతి ఇవ్వాలన్నారు. ప్రభుత్వా శాఖల్లో ఖాళీ ఉన్నా పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మోహన్ కృష్ణ, సహాయ కార్యదర్శి శ్రీనాథ కాట్రేస్,శామ్యూల్ జిల్లా సమితి సభ్యులు దేవేంద్ర, కుమార్ నాయక్, నగర అధ్యక్షుడు శ్రీనివాస్, అశోక్, సురేంద్ర, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# అత్తా కోడలపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి : సిపిఎం

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : కొత్తచెరువు మండల కేంద్రంలో ఇంటి ముందు రోడ్డు వేసే తరుణంలో అత్తా కోడలు పై దాడి చేసిన తెలుగుదేశం నాయకులను వెంటనే అరెస్టు చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు కొత్తచెరువులోని వారి నివాసానికి వెళ్లి అత్త కోడలైన పార్వతమ్మ ప్రణీతలను పరామర్శించారు. అత్తా కోడలు పార్వతమ్మ, ప్రణితలపై పట్టపగలు టిడిపి నాయకులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ దాడికి పాల్పడ్డ వారిని వెంటనే అరెస్టు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ డిమాండ్ చేసిందని తెలిపారు. దాడికి గురైన మహిళలు ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి వారికి ధైర్యంగా ఉండాలంటూ మీకు సిపిఎం అండగా ఉంటుందని జిల్లా కార్యదర్శి ఎం ఇంతియాజ్, ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు మండల కేంద్రంలో ఉన్న నెహ్రూ కాలనీలో రోడ్లు వెడల్పు లో భాగంగా టిడిపి నాయకులు దౌర్జన్యానికి దిగి ఇంటి ముందు ఉన్న మెట్లను, తొట్టెలను పగలకొట్టడం. ఆ ఇంటికి సంబంధించిన మహిళలపై చేయి చేసుకోవడం అసభ్యకరంగా మాట్లాడడం బాధాకరంగా ఉందని వారు తెలిపారు. సర్వే చేసి



కొలతలు వేసి అధికారికంగా వారికి చెప్పాల్సింది పోయి టిడిపి నాయకులు వ్యక్తిగతంగా జోక్యం చేసుకొని ఇద్దరు మహిళలపై దౌర్జన్యం చేసి దాడి చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఇలాంటి దౌర్జన్యాలు భవిష్యత్తులో జరగకుండా ఉండాలంటే అధికారులు వెంటనే ఇలాంటి వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈఎస్ వెంకటేష్, శాఖ కార్యదర్శి బ్యాళ్ల అంజి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కోశాధికారి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.




# విశాఖ విద్యార్థినిపై అత్యాచారానికి నిరసనగా... సిఐటియు ఆధ్వర్యంలో మోకాళ్లపై నిరసన

ధర్మవరం మేజర్ న్యూస్: విశాఖలో లా విద్యార్థినిపై జరిగిన అత్యాచారానికి నిరసనగా సీఐటీయూ, ఐద్వా ఆధ్వర్యంలో నాయకులు వినూత్న నిరసన చేశారు. ఆదివారం సీఐటీయూ మండల కన్వీనర్ జేవీరమణ, కో కన్వీనర్లు అయూబ్ ఖాన్, ఎల్ ఆదినారాయణ, రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు జం గాలపల్లి పెద్దన్నలతో పాటు ఐద్వా నాయకురాళ్లు కళాజ్యోతి సర్కిల్లోని అంబేద్కర్క్ విగ్రహం ఎదుట మోకాళ్లపై కుర్చొని నిరసన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....విశాఖలో చదువుతున్న విద్యార్థిపై అదే కళాశాలలో చదువుతున్న ఓ అబ్బాయి అమెను ప్రేమించి వివాహం చేసుకుంటానని మోసం చేసి ఆమెను, అతని స్నేహితులు కలిసి అఘాయుత్యానికి పాల్పడి శారీరకంగా మానసికంగా హించించడందారుణమన్నారు. రాష్ట్రంలో ఇటువంటి ఘటనలు మహిళలపై జరుగుతూనే ఉన్నాయన్నారు. ప్రభుత్వం ఈ సంఘటనకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని, విద్యార్థిని కుటుంబాన్ని అన్ని విదాలుగా ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జయమ్మ, చౌడమ్మ, ముంతాజ్, నాగవేణి, సుబ్బరత్నమ్మ, పాల్గొన్నారు.

# పాత్రికేయుల సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం..

## – త్వరలో ధర్మవరంలో మినీ మహాసభ

## – ధర్మవరం రెవిన్యూ డివిజన్ ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు జానుపాటి మోహన్

ధర్మవరం మేజర్ న్యూస్: ధర్మవరం రెవిన్యూ డివిజన్ లోని పాత్రికేయుల సమస్యల పరిష్కారం కోసం ఏపీయూడబ్ల్యూజే రాజీలేని పోరాటం చేస్తుందని ఆ యూనియన్ డివిజన్ అధ్యక్షులు జానుపాటి మోహన్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని పోతుకుంట రోడ్డు నందు గల ఎన్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ నందు రెవెన్యూ డివిజన్ ఏపీయూడబ్ల్యూజే తొలి కార్యవర్గ సమావేశం ఆంధ్రజ్యోతి సీనియర్ పాత్రికేయులు దేవేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో సమాజంలో పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు.

ఈ సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి జానపాటి మోహన్, జాంపుల అజయ్ చౌదరి మాట్లాడుతూ రాష్ట్రంలోని అతిపెద్ద యూనియన్ ఏపీయూడబ్ల్యూజే అన్నారు. అట్లాంటి యూనియన్ లో మనమంతా భాగస్వాములు అవ్వడం శుభ పరిణామమన్నారు. ఇదే ఉత్సాహంతో మనందరం కలిసికట్టుగా ఉంటూ మన హక్కుల కోసం మన సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రధానంగా ఇంటి పట్టాలు హౌసింగ్ ఆరోగ్య సమస్యలు పిల్లలకు ఉచిత విద్య తదితర సమస్యలను ప్రజా ప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకెల్లి పరిష్కరించుకోవాల్సన అవసరం మనందరి పైన ఉందన్నారు. మనం అడిగే సమస్యలు న్యాయబద్ధమైన అని అందుకు అధికారులు కానీ ప్రజాప్రతినిధులు కానీ అంగీకరించడానికి సిద్ధంగా ఉంటారని భావిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా నాయకులు ఎం రామాంజనేయులు, జీవి నారాయణ, పూల మూర్తి ప్రసాద్, పామాల నాగేంద్ర, డివిజన్ నాయకులు కే.వి. భాస్కర్ రెడ్డి, భీమినేని వెంకటేశ్వర చౌదరి, చింతారమణ, రామకృష్ణ మహాదేవ రెడ్డి వెంకట నాయుడు, గోల్డ్ ప్రసాద్, మహానంద రెడ్డి, ఆదినారాయణ, గుత్తా గోపాల్, హరికృష్ణ , రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.త్వరలో మినీ మహాసభ: ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర జిల్లా నాయకత్వం ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణంలో త్వరలో మినీ మహాసభ నిర్వహించడానికి కార్యవర్గం ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఈ సమావేశానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారులను ఆహ్వానిస్తున్నట్లు ఈ సమావేశంలో కమిటీ పేర్కొంది.



# కలెక్టరేట్ ఎదుట ధర్నాను విజయవంతం చేయాలని బైక్ ర్యాలీ..

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక,రైతు,ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జాతీయ కార్మిక,రైతు సంఘాల పిలుపులో భాగంగా ఈనెల26 న జిల్లా కలెక్టరేట్ ముందు జరుగు ధర్నాను జయప్రదం చేయాలని ఆదివారం నగరంలో జిల్లా కార్మిక ,రైతు సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని నిర్వహించారు. స్థానిక పాత ఆర్డిఓ కార్యాలయం నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ నగర ప్రధాన వీధుల్లో కొనసాగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి,రైతు సంఘాల జిల్లా ప్రధాన కార్యదర్శులు మల్లికార్జున,చంద్రశేఖర్ రెడ్డి, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, సిఐటియు నగర కార్యదర్శి వెంకటనారాయణ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ చట్టాలను తుంగలోతొక్కి 4 లేబర్ కోడ్లను తీసుకొచ్చిందన్నారు, కార్పొరేట్లకు అనుకూలంగా తీసుకొచ్చిన లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేసి 44 కార్మిక చట్టాలను కొనసాగించాలన్నారు,కనీస వేతనాలు రూ.26 వేలుకు పెంచుతున్నామని కేంద్రం ప్రకటించినా అమలుకు మాత్రం నోచుకోవడం లేదన్నారు,అసంఘటిత రంగ కార్మికులు అయిన ఆటో,హమాలీ,వీధి వ్యాపారస్తులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు.కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ అయిన విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేయకుండా నిలుపుదల చేసే భాధ్యత కూటమి ప్రభుత్వానిదేనన్నారు.రైతుల నల్ల చట్టాలను రద్దు చేయాలని 13 నెలలు పాటు దేశ రాజధాని ఢిల్లీలో ఉద్యమం నిర్వహించి 750 మంది రైతులు ప్రాణత్యాగం చేసిన ఒక్క రైతుకు కూడా పారితోషికం



గా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు.పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించకపోవడం వలన ప్రతి ఏడాది రైతులు 3 లక్షల కోట్లు నష్టపోతున్నారన్నారు.స్మార్ట్ మీటర్లు పెట్టి రైతులు,ప్రజల నడ్డివిరచాలని చూస్తున్నారన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేవన్నారు, విద్యార్థులకు ఇబ్బంది పెట్టే నూతన విద్యావిధానాన్ని వెనక్కితీసుకోవాలని డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట ధర్నాకు జిల్లా వ్యాప్తంగా కార్మికులు, రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, నగర అధ్యక్ష కార్యదర్శులు జి చిరంజీవి, వి.కృష్ణుడు, జిల్లా ఆఫీస్ బెరర్ లు శ్రీనివాసులు, మల్లికార్జున, నాయకులు కృష్ణ నాయక్, వెంకటేష్, దుర్గాప్రసాద్,నాగేంద్ర, వేణు గోపాల్, నాగేంద్రబాబు, తిరుమలయ్య, నాగరాజు, ప్రశాంత్, నారప్ప, రాము, నారాయణ,భాష, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి వీరేంద్ర, నగర కార్యదర్శి శంకర్, ఐఎఫ్టియు నాయకులు చంద్ర పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమంలో దూసుకుపోతున్న మాజీ సర్పంచ్

బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలో ఆదివారం ఇంద్రనగర్ నందు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ యశోద రాయుడు ఆధ్వర్యంలో ఇంద్రనగర్ కాలనీ నందు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు 140 సభ్యత్వాలు నమోదు చేశారు. మాజీ సర్పంచ్ యశోద రాయుడు మాట్లాడుతూ పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి, పుట్టపర్తి నియోజకవర్గం ఇన్చార్జ్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు సభ్యత్వాలను చేయిస్తున్నట్లు తెలిపారు. సభ్యత్వం ద్వారా ఐదు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ వస్తుందని ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని తీసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పసల తిరుపాల్, పసల అశోక్, పసల నాగప్ప సన్నాయప్ప, బివి ప్రకాష్ 14 సుబ్బరాయుడు తదితరులు నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రజక సంఘం ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో కార్తీక మాస వనభోజనాలు



అనంతపురం మేజర్ న్యూస్: జిల్లా రజక సంఘం ఆధ్వర్యంలో రజకులు గుత్తి రోడ్డులోని రాజ కాలువ వద్ద ఘనంగా కార్తీక మాస వనభోజనం మహోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రజకులు గంగమ్మకు పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రజక వృత్తిదారుల దారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి లింగమయ్య,రజక సంఘం అధ్యక్షులు బాల వెంకటేశు ఆలయ కమిటీ అధ్యక్షుడు నాగరాజు కార్యదర్శి జయప్ప,రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి సివి హరి కృష్ణ కిష్ట సుబ్బరాయుడు రామప్ప లక్ష్మన్న లక్ష్మీనారాయణ,వెంకట రాముడు రామాంజనేయులు, రాజా,రమేష్, హరి, మారుతి, రమేష్, బంగారు ఆదినారాయణ శ్రీ రంగా రంగనాయకులు, సత్తి, నాగలింగ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దళిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

### - వీహెచ్ పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: గార్లదిన్నె మండలం తరగాసిపల్లి క్రాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన దళిత వ్యవసాయ కూలీల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని విహెచ్ పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆర్టీసీ బస్సు ఆటోను ఢీకొన్న ప్రమాదంలో మొత్తం మృతులు ఎనిమిది మందికి చేరుకుందని, ఇది చాలా బాధాకరమని, వారి కుటుంబాలకు తీవ్ర విషాదాన్ని మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే కుటుంబానికి చెందిన భార్య భర్తలిద్దరు చనిపోవడం జరిగిందని, వీరి మరణముతో కుటుంబీకులతో పాటు వారి పిల్లలు అనాధలుగ మిగిలిపోయారన్నారు. గాయపడ్డ వారికి మెరుగైన సేవలు అందించాలని, తక్షణ సాయం కింద రూ. 5 లక్షలు ఇవ్వాలని, రూ. 20 లక్షలు కేటాయించి పిల్లలను చదివించే బాధ్యత వారి కుటుంబాలలో ప్రభుత్వ ఉద్యోగాలు తక్షణమే కేటాయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాల ఈశ్వరయ్య, దళిత సంఘం నాయకులు ఎరుకుల ధనుంజయ, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ సమన్వయకర్త ఆత్మీయ సమావేశానికి పార్టీ సీనియర్లు డుమ్మా.!!

**డి.హీరేహాళ్ మేజర్ న్యూస్** :మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం రాయదుర్గం నియోజకవర్గం వైసీపీ సమన్వయ కర్త మెట్టు గోవిందరెడ్డి అధ్యక్షతన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలకు సంభందించిన వైసిపి పార్టీ ఆవిర్భావం నుండి ఉన్న సీనియర్లు మెట్టు గోవిందరెడ్డి రాయదుర్గంలోనే తన స్వగృహంలో ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి పార్టీ సీనియర్ లు గైర్హాజరయ్యారు.

అనంతపురం జిల్లా వైసీపీ ఉపాధ్యక్షుడు రాళ్ళ తిమ్మారెడ్డి , జిల్లా వైసిపి ఎగ్జిక్యూటివ్ సభ్యుడు బసవరాజు,మండల బిసి సేల్ అధ్యక్షుడు పులకుర్తి చంద్ర, మండల ఎంపిపి బోయ పవిత్ర ,వైస్ ఎంపీపీలు కురుబ లింగప్ప, అనిత బసవరాజు, ఎంపీటీసీ సభ్యులు కురుబ తిప్పేస్వామి, కురుబ శివలింగ,బోయ అనిత సురేష్,బోయ గంగమ్మ, హెచ్ భారతి సంజీవ్ కుమార్, గ్రామ సర్పంచ్లు డి.శ్రీనివాసులు రెడ్డి,జిల్లా మాజీ డీసీఎంఎస్ చైర్మన్ మరియు ఓబుళాపురం సర్పంచ్ బోయ మల్లికార్జున, బోయ పుష్పవతి నాగరాజు,కురుబ హనుమంతరెడ్డి, కురుబ పరమేష్, రాళ్ళ రామ లక్ష్మమ్మ, నీలావతి హనుమంతరెడ్డి, బోయ పార్వతి మల్లికార్జున,బోయ లక్ష్మీదేవి పెద్ద ఆంజనేయ, హిరేహాల్ వైస్ సర్పంచ్ కరిడి మల్లిఖార్జున,మాజీ సర్పంచ్ మురడి పద్మనాభ రెడ్డి, సోమలాపురం నాగిరెడ్డి,పులకుర్థి శ్రీరంగ గౌడ, మాజీ పిఎసిఎస్ చైర్మన్ విజయగౌడ, యాదవ సంఘం మాజీ అధ్యక్షుడు గొల్ల సురేష్,గొల్ల కాంతారావు,వడియర్ తిప్పేస్వామి, సింగాడి జగదీష్, సింగాడి మంజు, నల్లబండ్ల వంద్రప్ప,బోయ గవిసిద్ధ, గన్నిగౌడ, శివకుమార్,బోయ నరసింహులు,సోమన్న, మల్లప్ప, సోమలాపురం మేఘనాథ రెడ్డి,హనుమన్న, చింతపండు ఆంజనేయ, వెంకటరెడ్డి, తదితరులు రాయదుర్గం నియోజకవర్గం వైసిపి సమన్వయ కర్త మెట్టు గోవిందరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన డి.హిరేహాల్ మండల వైయస్సార్ ఆత్మీయ సమావేశానికి పార్టీ సీనియర్లు డుమ్మా కొట్టారు. ఈ నేపథ్యంలో పార్టీ కన్వీనర్ పదవి అనేది అలకమింద పాలకలాగా సాగుతోందని మండలంలో చర్చనీయంశమైంది.

## ఆశ్రమం విద్యార్థులకు నిత్యవసరాలు పంపిణీ

అనంతపురం విద్య మేజర్ న్యూస్ :నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో స్థానిక కోవూరు నగర్ లోని ఎయిమ్ ఫర్ సేవ బాలుర ఆశ్రమానికి ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి నిత్యవసర వస్తువులు అందించారు. ట్రస్ట్ సభ్యులు శశికళ, కృష్ణమూర్తిల పెళ్లిరోజు సందర్భంగా వారికి ట్రస్ట్ తరపున పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆశ్రమంలో ఉన్న విద్యార్థులకు 19రకాల నిత్యవసర వస్తువులు, బియ్యం ప్యాకెట్టు అందజేశారు. అలాగే ఆశ్రమం నిర్వాహకులు చక్రపాణి సమక్షంలో ట్రస్ట్ సభ్యులు హేమలత, ఎర్రిస్వామిల కుమారుడు అఖిల్సాయి తేజ్ పుట్టిన పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమానికి సహకరించిన శశికళ, కృష్ణమూర్తి, హేమలత, ఎర్రిస్వామిల కుటుంబ సభ్యులకు భగవంతుడు ఆయురారోగ్య ఐశ్వర్య సిరిసంపదల సమస్త శుభాలు చేకూరాలని అలాగే ట్రస్ట్ తరఫున అఖిల్ సాయి తేజ్కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశామన్నారు. కార్యక్రమంలో స్వామి శ్రీ సత్యాత్మానంద, సౌదామణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## అనంతపురం ఎంపీని సన్మానించిన నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్లు

శింగనమల,మేజర్ న్యూస్ :నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ డెవలఫ్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్లు ఎం.ఆదినారాయణ, కడియాల కొండన్న అనంతపురం ఎంపీ క్యాంపు కార్యాలయంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మినారాయణ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఫ్లవర్ బొకే అందించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా ఎంపీ అంబిక లక్ష్మినారాయణ మాట్లాడుతూ బీసీల అభ్యున్నతి కోసం పాటుపడే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ ఆర్థిక అభివృద్ధి కార్పొరేషన్లకు పాలకమండలి చైర్మన్, సభ్యులను ఏర్పాటు చేయడంతో ఆ వర్గాల అభివృద్ధికి ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ టిఎన్టీటీయూసి కార్యనిర్వహక కార్యదర్శి పుల్లలరేవు లింగమయ్య, అనంతపురం పార్లమెంట్ నాయి బ్రాహ్మణ సహకార కమిటీ సభ్యులు వెంకటప్ప,తాడిమర్రి సురేంద్ర, వెంకట, శ్రీకాంత్,తాడిమర్రిరాము, కడియాల క్రిష్ణమోహన్ పాల్గొన్నారు.



# జిల్లేడు బండ నిర్మాణం ఎవరి ప్రయోజనం కోసమో నిగ్గు తేలుస్తాము

## – నిర్వాసితులకు న్యాయం జరిగిన అనంతరమే పనులు సాగనిస్తాం – మంత్రి సత్య కుమార్ యాదవ్

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ముదిగుబ్బ మండలంలో సుమారు రూ.680 కోట్ల వ్యయంతో కేవలం 23 వేల ఎకరా లకు సాగునీరు అందించడానికి, రైతుల అభిప్రాయం తెలుసుకోకుండా, దౌర్జన్యంగా చేపట్టిన జిల్లేడు బండ రిజర్వాయర్ నిర్మాణం ఎవరి ప్రయోజనాల కోసం చేపట్టారు.. పరిశీలించి వారిపై తగు చర్యలు తీసుకుంటామని, భూ నిర్వాసితుల సమ్మ తము మేరకే పనులు చేపట్టడం జరుగుతుం దని, నిర్వాసితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపడతామని రాష్ట్ర విద్యా వైద్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు.ఆదివారం మండల పరిధి లోని గుడ్డం పల్లి తాండ సమీపంలో నిర్మిస్తున్న జిల్లేడు బండ రిజర్వాయర్ ఆవరణలో రైతుల సమస్యలు తెలుసుకోనడానికి ప్రత్యేక బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడు తూ రాష్ట్రవ్యాప్తంగా గత వైకాపాలనలో వారి ధన దాహానికి చేపట్టిన పనులలో రిజర్వాయర్ నిర్మాణం నిలువెత్తు సాక్ష్యం అన్నారు. అవసరము, అవశ్యకత, వనరులు లేకపోయినా, స్థానిక రైతులు కోరకపోయి నా నాటి నాయకులు వారి స్వార్ధ ప్రయోజనాల కోసం స్థానికులు, రైతుల సమ్మతి లేకుండా గ్రామసభలు నిర్వహించకుండా దొంగ చాటుగా, దౌర్జన్యంగా రిజర్వా యర్ నిర్మాణాన్ని చేపట్టడం జరిగింద న్నారు. వారి స్వార్ధం కోసం సుమారు ఎనిమిది కిలోమీటర్ల పొడవుతో 650 కోట్ల రూపాయల వ్యయంతో జిల్లేడు బండ రిజర్వాయర్ నిర్మాణం చేపట్టార న్నారు. ఇంత సొమ్ము వ్యయం చేస్తున్న కేవలం 23 వేల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందిస్తుంద న్నారు. దేశంలోనే అతి పొడవైన రిజర్వాయర్ గా పేరు పొందిన హిరాకుడ్ పది కిలోమీటర్ల పొడవుగా ఆయకట్టు ఆరు లక్షల ఎకరాలు అని, అలాగే రాష్ట్ర రైతాంగ అవస రాల కోసం నిర్మిస్తున్న పోలవరం పూర్తి పొడవు 2.6 కిలోమీ టర్లు కాగా నిర్మాణ వేయం 45 వేల కోట్ల రూపాయలు అన్నారు. పోలవరం నిర్మాణం కారణంగా 24 లక్షల ఎకరాలకు సాగునీరు పలు గ్రామాలకు పట్టణా లకు తాగునీరు అందివ్వడం జరుగుతుందన్నారు. శ్రీశైలం డ్యాం పొడవు కేవలం ఒకటి పాయిం ట్ 6 కిలోమీటర్లు అన్నారు. దేశంలోని అతి పొడవైన రిజ ర్వాయర్ నిర్మాణంగా జిల్లేడు బండ పేరు గుర్తుండిపోతుంద అన్నారు. గత పాలకులు ప్రజా ప్రతినిధుల ఆర్థిక దాహం తీర్చుకొన డానికి ఈ నిర్మాణం చేపట్టడం జరిగింద న్నారు. నిర్మాణానికి



అవసరమైన భూము ల వివరాలు, ఎంత సేకరిస్తారు. నష్ట పరిహారం ఎంత అనే వివరాలు నేటికి నిర్వా సితులకు తెలియక పోవడం దారుణం అన్నారు. చుట్టుపక్క ప్రాంతాల రైతులు ప్రజలు వ్యతిరేకిస్తున్న దౌర్జన్యంగా నిర్మాణా లను చేపట్టడం జరిగిందన్నారు. ఇక్కడ వసతి లేక పోయినా రైతులు కోరకపోయినా వందల కోట్ల రూపాయల వ్యయంతో నిర్మా ణాలు చేపట్టార న్నారు. ఈ రిజ ర్వాయర్ నిర్మాణం కారణంగా మారాలా రిజర్వాయర్ ఆయకట్టుకు చెందిన 600 ఎకరాల సాగు భూమి ముంపుకు గురి అవుతోంది అన్నారు. రిజర్వా యర్ నిర్మాణానికి సుమారు రెండువేల ఎకరాల పైగా భూము లు ముంపునకు గురి అవుతున్నాయి అన్నారు. స్థానిక రైతాంగ అవసరాలను గుర్తించక కేవలం వారి స్వార్ధ ప్రయోజనాల కోసం మాత్రమే వీటిని నిర్మాణాన్ని చేపట్టా రన్నారు. నిర్మాణం వివరాలు వ్యయం గురించి సంబంధిత అధికారులకు అడిగిన సరైన సమాధానం రావడం లేదని దీని వెనుక గత పాలకుల స్వార్థం దాగివుం దన్నారు. రిజర్వాయర్ నిర్మాణం పై పునర్ పరిశీలన చేస్తామని స్థానిక రైతుల అభిప్రాయాలు తెలుసుకొని వారి అభిప్రాయాల మేరకు నిర్మాణం చేపడతామ న్నారు. ఈ కార్యక్రమం లో ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ అధికార ప్రతినిధి చిలక మధుసూదన్ రెడ్డి, పుట్టపర్తి నియో జకవర్గ శాసన సభ్యులు సింధూర రెడ్డి, మాజీ శాసన సభ్యులు పల్లె రఘునాథ్ రెడ్డి, కదిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పార్థసారథి , ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, టిడిపి మండల కన్వీనర్ ప్రభాకర్, క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అల్లూరి సీతారామరాజు శతవర్ధంతి వైభవంగా నిర్వహిద్దాం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు శత వర్ధంతి నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో న్యూ టౌన్ బాయ్స్ జూనియర్ కాలేజీలో సమావేశం ఏర్పాటు చేసి అల్లూరి జీవిత విశేషాలు, ఆయనను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరం పై వ్యాస రచన, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్, అల్లూరి సీతారామరాజు శత వర్ధంతి నిర్వహణ కమిటీ అధ్యక్షులు అయినా డి.గోవిందరాజులు మాట్లాడుతూ రాజీలేని పోరాట యోధుడు అల్లూరిని నేటి తరం విద్యార్థులు, యువకులు ఆదర్శంగా తీసుకోవాలని తద్వారా ఉన్నతమైన విలువలు అలవడతాయని, సామాజిక బాధ్యతను తీసుకోవడం ద్వారా సామాజిక సమస్యలు పరిష్కరించబడతాయని అన్నారు. అలాగే వక్తగా హాజరైన వేణుగోపాల్ రెడ్డి, ఆర్ట్స్ కాలేజీ రిటైర్డ్ లెక్చరర్, ఆనాడు స్వతంత్ర పోరాటంలో రెండు భిన్న ధోరణులు – గాంధీ నాయకత్వాన ఉండిన రాజీ ధోరణి, అలాగే భగత్ సింగ్, నేతాజీ లాంటి నాయకుల రాజీలేని ధోరణి ఉన్నాయని, అందులో అల్లూరి రాజీలేని పంథాను ఎంచుకునారన్నారు. అధ్యక్షత వహించిన అల్లూరి కమిటీ కార్యదర్శి తబ్రేజ్ ఖాన్ మాట్లాడుతూ నేడు




పాలకులు రాజీలేని పోరాట యోధుడైన అల్లూరి జీవిత చరిత్రను, విలువలను విద్యార్థులలో, యువకులలో పెంపొందించడం లేదని, అందుకే అల్లూరి సీతారామరాజు శత వర్ధంతి నిర్వహణ కమిటీ తరపున వివిధ కార్యక్రమాల ద్వారా ఈ లక్ష్యం కొరకు పనిచేస్తున్నాం అన్నారు. మరొక వక్తగా హాజరైన లెక్చరర్ ఎం. సుబ్రమణ్యం మాట్లాడుతూ ఒక సమసమాజం కోసం ఈ విప్లవ వీరులు కన్న కలలు ఇంకా నెరవేర లేదని, ఆ బాధ్యత నేటి తరం పై ఉందన్నారు. చివరిగా తిరుపాల్ రెడ్డి మాట్లాడుతూ అల్లూరి ఉద్యమ స్ఫూర్తితోనే నేటి సామాజిక సమస్యలు పరిష్కారం ఔతాయన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ స్కూల్, కాలేజీ విద్యార్థినులు పాల్గొన్నారు.



# విజయవాడ వరద బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ

హిందూపురం మేజర్ న్యూస్: టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడ టైలర్స్ వరద బాధిత కుటుంబ సభ్యులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు,ఈ సందర్భంగా గత రెండు నెలల క్రితం విజయవాడ బుడమేరు వరద ప్రభావంతో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర నష్టాలకు గురయ్యారు, అందులో భాగంగానే విజయవాడలో టైలర్ వృత్తిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న 350 టైలర్స్ కుటుంబ సభ్యులు కూడా వరదల వల్ల తీవ్రంగా నష్టపోయారు, తోటి టైలర్లకు కొంత వరకు ఆదుకోవాలన్న ఉద్దేశంతో హిందూపురం టైలర్స్ అసోసియేషన్ సహకారంతో ఆదివారం విజయవాడలో350 టైలర్ వరద బాధిత కుటుంబ సభ్యుల ను ఓదార్చి తమ వంతు నిత్యవసర వస్తువులు అందించి తమదాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా హిందూపురం టైలర్స్ అసోసియేషన్ సభ్యులకు వరద బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హిందూపురం టైలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డైమండ్ జేబీ ఉల్లా ,జిల్లా టైలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ షేక్ రఫీక్ వైస్ ప్రెసిడెంట్ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్మ కులం అంటేనే పదిమందికి సాయం చేసే కులం

## – కాకతీయ ఉద్యోగుల కార్తీక వనభోజనాల కార్యక్రమంలో ఎమ్మెల్యే

## – ఎమ్మెల్యే దగ్గుపాటికి విద్యారణ్య నృసింహ భారతి స్వామి ఆశీర్వచనాలు

అనంతపురం, మేజర్ న్యూస్ : కమ్మ కులం అంటేనే పదిమందికి అన్నం పెట్టి.. సాయం చేసే గుణం ఉన్న కులం అని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. రాప్తాడు మండలం హంపాపురంలో జరిగిన కాకతీయ ఉద్యోగుల



కార్తీక వనభోజన మహోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, కమ్మ కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్తీక వనభోజనాల మహోత్సవానికి హాజరైన శృంగేరి శంకరమఠం పీఠాధిపతి విద్యారణ్య భారతీ స్వామి ఎమ్మెల్యే దగ్గుపాటికి ప్రత్యేకంగా ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ కార్తీక మాసంలో అన్ని ప్రాంతాల్లో కమ్మ కులస్తులు వనభోజనాల కార్యక్రమం నిర్వహిస్తున్నారని.. కానీ మన జిల్లాలో మాత్రం ఇది జరగలేదన్న బాధ నాలో ఉండేదన్నారు. ఇలాంటి సమయంలో కాకతీయ ఉద్యోగుల సంఘం వారు వనభోజన కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పడంతో ఎంతో సంతోషించానన్నారు. తన వంతుగా ఏదైనా సాయం కావాలన్నా అందిస్తానని చెప్పానన్నారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టే గొప్ప గుణం ఉన్న కులం కమ్మ కులం అని దగ్గుపాటి అన్నారు. అలాగే కష్టంలో ఉన్న వారికి సాయం అందించడంలో కూడా కమ్మ కులం ఎప్పటికీ ముందు ఉంటుందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు ఏవి జరిగినా.. తనవంతుగా సహకరిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు.